విశాలాంధ్ర

కృష్ణా, ఎన్టీఆర్ గుంటూరు, పల్నాడు

శనివారం 21 సెప్టెంబరు 2024 8 పేజీలు

నూకరాజు మృతి

సీపీఐకి తీరని లోటు

విశాలాంధ్ర-విజయవాడ: సీపీఐ విజయవాడ నగర కౌన్సిల్ సభ్యుడు, విశాలాంధ్ర పూర్వ ఉద్యోగి పందిరి నూకరాజు మరణం సీపీఐకి తీరని లోటు అని సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు, మాజీ ఎమ్మెల్సీ జల్లి విల్సన్ అన్నారు. గురువారం మృతి చెందిన నూకరాజు అంతిమ యాత్ర శుక్రవారం మొగల్రాజపురం నుంచి విశాలాంధ్ర కార్యాలయం వద్దకు చేరింది. నూకరాజు భౌతిక కాయంపై పూలమాలలు వేసిన నివాళులర్పించారు. క్రమశిక్షణ కలిగిన కార్యకర్తగా పని చేశారని మొగల్రాజురం ప్రారంతంలో కమ్యూనిస్టు పార్టీ నిర్మాణంలో కృషి చేశారని కొనియాడారు. ఈ ప్రాంతంలో సీపీఐ తరుపున కార్పోరేటర్‌లుగా పని చేసిన వారికి తోడ్పాటు అందించారని గుర్తు చేశారు. విశాలాంధ్ర విజ్ఞాన సమితి జనరల్ మేనేజర్ పి.హరినాథ్‌రెడ్డి, డిప్యూటీ జనరల్ మేనేజర్ టి.మనోహరనాయుడు, విజయవాడ ఎడిషన్ మేనేజర్ సాయిబాబు, విశాలాంధ్ర ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్షుడు బి.వెంకటేశ్వరరావు, కార్యదర్శి ఎం.మురళీకృష్ణ, నాయకులు బి.మీనా, వై.శాంతి, వి.రమేష్, పి.మధుసూదన రావు, పి.వీరయ్య, సీహెచ్.బాలరాజు, కలక రాజు, విశాలాంధ్ర వివిధ విభాగాలకు చెందిన ఉద్యోగులు, నూకరాజుకి నివాళులర్పించారు. నూకరాజు అంతిమ యాత్రలో సీపీఐ విజయవాడ నగర కార్యదర్శి జి.కోటేశ్వరరావు, సహాయ కార్యదర్శులు లంక దుర్గారావు, నక్కావీరభద్రరావు, కార్యదర్శివర్గ సభ్యులు అప్పురబోతు రాము, నాయకులు తూనం వీరయ్య, 6వ డివిజన్ కార్యదర్శి పడాల కనకారావు, సీపీఎం నాయకులు పటమట మురహరి రావు, శ్రీనివాసరావు, టీడీపీ నాయకులు సతీష్ చంద్రలతో పాటు వైసీపీ నాయకులు, ప్రజాసంఘాల నాయకులు పాల్గొన్నాని శ్రద్ధాంజలి ఘటించారు.

ముఠా కార్మికుల దాతృత్వం

అభినందనీయం

జంగాల, మేడా

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : ఇటీవల కురిసిన అధిక వర్షాలు, వరద కారణంగా విజయవాడ నగరంలోని అనేక ప్రాంతాలు నీట మునిగి అక్కడి ప్రజలు నిరాశ్రయులయ్యారని, వారిని ఆదుకునేందుకు ముఠా కార్మికులు ముందుకు వచ్చి తమ దాతృత్వాన్ని ప్రదర్శించడం అభినందనీయమని సీపీఐ జిల్లా కార్యదర్శి జంగాల అజయ్‌కుమార్, ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి మేడా హనుమంతరావు అన్నారు. విజయవాడ వరద బాధితుల సహాయార్థం గుంటూరు మిర్చి యార్డు ముఠా కార్మిక సంఘం(ఏఐటీయూసీ) సేకరించిన రూ.40 వేలను సంఘ అధ్యక్షులు వెంకయ్య శుక్రవారం జంగాల అజయ్ కుమార్‌కు అందజేశారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ ఇప్పటికే సీపీఐ నాయకత్వంలో కార్మిక, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో వరద బాధితులకు బియ్యం, దుప్పట్లు, నిత్యావసరాలు పంపిణీ చేశారని గుర్తుచేశారు. వారికి మరింత సాయం అందించేందుకు మిర్చి యార్డు ముఠా కార్మిక సంఘం ముందుకు రావడం హర్షించదగిన విషయమని అన్నారు. సీపీఐ నగర కార్యదర్శి కోట మాల్యాద్రి, ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు ఆకిటి అరుణ్‌కుమార్, సీపీఐ సీనియర్ నాయకులు నూతలపాటి చిన్న, మిర్చి యార్డు ముఠా కార్మికులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

కలెక్టర్ సమక్షంలోనే సచివాలయ వెల్ఫేర్ అసిస్టెంట్ల బదిలీలు

ఏఐఎస్ఎఫ్ డిమాండ్

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : గుంటూరు, పల్నాడు, బాపట్ల జిల్లాల్లో జరుగుతున్న సచివాలయ వెల్ఫేర్ అసిస్టెంట్ ఉద్యోగుల బదిలీలు... అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్న గుంటూరు జిల్లా సోషల్ వెల్ఫేర్ డీడీ మధుసూదన్ రావు ఆధ్వర్యంలో కాకుండా కలెక్టర్ సమక్షంలో నిర్వహించాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి బందెల నాసర్ జీ డిమాండ్ చేశారు. గుంటూరు మల్లయ్యలింగంభవన్‌లోని వీఎస్‌కే హాలులో శుక్రవారం ఆయన మాట్లాడుతూ సచివాలయ వెల్ఫేర్ అసిస్టెంట్ ఉద్యోగుల బదిలీల వ్యవహారంలో లక్షలాది రూపాయలు చేతులు మారినట్లు డీడీ మధుసూదన్ రావుపై ఆరోపణలు వచ్చాయన్నారు. గతంలో కూడా ఆయనపై ఏసీబీ కేసు నమోదు చేసిందని గుర్తుచేశారు. కేసు ముగిసే వరకు ప్రధాన బాధ్యతలు ఇవ్వకూడదని నిబంధన ఉన్నా కూడా దానిని తుంగలో తొక్కి సోషల్ వెల్ఫేర్‌తో పాటు బీసీ వెల్ఫేర్, గిరిజన సంక్షేమ శాఖల ఇన్‌చార్జ్‌గా బాధ్యతలు నిర్వహిస్తున్నారని అన్నారు. ప్రతి నెలలో కనీసం 20 హాస్టల్స్ పర్యవేక్షించి విద్యార్థుల సమస్యలు తెలుసుకోవాలని, కానీ డీడీ మధుసూదన్ రావు ఇప్పటివరకు ఎన్ని హాస్టల్స్ పర్యవేక్షించారని ప్రశ్నించారు. కనీసం జిల్లా కార్యాలయంలో వారంలో రెండు రోజులు కూడా ఉండరని ఆరోపించారు. ఎస్సీ, ఎస్టీ బ్యాక్‌లాగ్ పోస్టులు భర్తీ విషయంలో కూడా ఆరోపణలు ఎదుర్కొంటున్న డీడీపై సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి, జిల్లా కలెక్టర్, రాష్ట్ర అధికారులను కలిసి ఫిర్యాదు చేసి రెండు నెలలు దాటిన ఇంతవరకు విచారణ చేయలేదంటే సామాన్యులకు ఏం న్యాయం చేస్తారని ప్రశ్నించారు. ఇప్పటికైనా అధికారులు విజిలెన్స్ విచారణ చేయించాలని డిమాండ్ చేశారు. కాలయాపన చేస్తే జిల్లావ్యాప్తంగా పెద్దఎత్తున నిరసన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ సమావేశంలో ఏఐఎస్ఎఫ్ నగర కార్యదర్శి యశ్వంత్, దుర్గా సాయి, అజయ్ తదితరులు పాల్గొన్నారు.

డివిజన్‌లో కలెక్టర్ పర్యటన

విశాలాంధ్ర బ్యూరో-మచిలీపట్నం: స్థానిక 6వ డివిజన్ బ్రహ్మపురంలో కలెక్టర్ డీకే బాలాజీ శుక్రవారం ఇంటింటికి వెళ్లి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కూటమి ప్రభుత్వం వంద రోజుల్లో ప్రజలకు అందించిన సంక్షేమ పథకాలు గురించి ప్రజలకు వివరించడం ఈ కార్యక్రమం ఉద్దేశ్యమని ఆయన అన్నారు. కూటమి ప్రభుత్వం సామాజిక పింఛన్లు 3 వేల రూపాయల నుండి 4 వేలు పెంపు చేయడంతో పాటు 2024 ఏప్రిల్ నుంచి పెంచిన పింఛను జులై నెలలో 7 వేల రూపాయలు లబ్ధిదారులకు అందించిన విషయం కలెక్టర్ వివరించారు. అంగవైకల్యం కలవారికి బెడ్ రిడెన్ వారికి 15వేల రూపాయల వరకు పింఛను పెంచారని వివరించారు. ప్రభుత్వం అన్నా క్యాంటీన్లను ప్రారంభించి బడుగు, బలహీన, శ్రామిక వర్గాలకు 5 రూపాయలకే అల్పాహారం, భోజనం అందిస్తోందన్నారు. ఇంటింటి పర్యటనలో వీరరాజేశ్వరి అనే వృద్ధురాలు తన చేయి ప్రాక్చర్ అయిందని, సరైన వైద్యం అందక ఇబ్బందులు పడుతున్నానని తెలుపగా వెంటనే కలెక్టర్ స్పందించి ఆమె కుమారునితో మాట్లాడి ఎన్టీఆర్ వైద్య సేవ కింద అవసరమైతే విజయవాడ రిఫర్ చేసి నెట్వర్క్ ఆసుపత్రిలో మెరుగైన వైద్యం అందించాలని అధికారులను ఆదేశించారు. కలక్టరేట్ వెనుక గతంలో రెవెన్యూ ఉద్యోగులకు ప్రభుత్వం మార్కెట్ ధరకు కేటాయించిన స్థలాల్లో నివసిస్తున్న వారు లేదా వారి వారసులు తమ ఇబ్బందులు కలెక్టరుకు వివరిస్తూ

మిగతా 2 లో

చెంచులకు కనీస వసతులు

కల్పించండి: కలెక్టర్

విశాలాంధ్ర-నరసరావుపేట: జిల్లాలో ఏకైక పీవీటీజీ (పర్టికులర్లీ వల్నరబుల్ ట్రైబల్ గ్రూప్స్)గా గుర్తించిన చెంచులకు ప్రధానమంత్రి జన్ మన్ కార్యక్రమం ద్వారా కనీస వసతులు కల్పించాలని కలెక్టర్ పి.అరుణ్ బాబు అధికారులను ఆదేశించారు. స్థానిక కలెక్టరేట్‌లోని శంకరన్ సమావేశ మందిరంలో ప్రధానమంత్రి జన్ మన్ కార్యక్రమంపై శుక్రవారం కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. 6 మండలాల్లోని 51 నివాస ప్రాంతాల్లో జీవనం సాగిస్తున్న 7235 మంది చెంచులకు ప్రధానమంత్రి జన్ మన్ పథకం ద్వారా 11 రకాల మౌలిక వసతులు అందేలా చూడాలన్నారు. జిల్లాలోని చెంచుల నివాస ప్రాంతాల్లో ఇప్పటికే మంజూరైన 608 ఇళ్లు, 29.9 కి.మీల రోడ్డు, 19 నివాసాలకు తాగు నీటి సరఫరా, 11 మొబైల్ మెడికల్ యూనిట్లు, 16 హాస్టళ్లు, 18 అంగన్ వాడీ సెంటర్లు, 782 విద్యుత్ కనెక్షన్లు, 8 మొబైల్ టవర్ల నిర్మాణాలను వేగవంతం చేయాలన్నారు. పథకాలు అందించడంలో ఇబ్బందులు లేకుండా గుర్తింపు కార్డులు అందించేందుకు ప్రత్యేక డ్రైవ్ నిర్వహించాలన్నారు. వారంలోగా అందరికీ జనన

మిగతా 2 లో

ప్రజల ఆకాంక్షలు, అవసరాలకు అనుగుణంగా

సంక్షేమ పథకాలు: కలెక్టర్

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : ప్రజల ఆకాంక్షలు, అవసరాలకు అనుగుణంగా ప్రభుత్వం సంక్షేమ పథకాలు అమలు చేస్తుందని జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి తెలిపారు. గుంటూరు నగరపాలక సంస్థ పరిధిలోని అంకమ్మ నగర్‌లో 'ఇది మంచి ప్రభుత్వం' కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొన్నారు. ఇంటింటికి వెళ్లి ప్రభుత్వం 100 రోజుల పాలనలో అమలు చేసిన కార్యక్రమాలను తెలియజేశారు. అమలు చేసిన కార్యక్రమాలు వివరిస్తూ రూపొందించిన కరపత్రాలు ప్రజలకు పంపిణీ చేసి

మిగతా 2 లో

మొదటి పేజీ తరువాయి

ప్రజల ఆకాంక్షలు, అవసరాలకు అనుగుణంగా సంక్షేమ పథకాలు: కలెక్టర్

మన మంచి ప్రభుత్వం స్టిక్కర్లను అతికించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నూతన ప్రభుత్వం ప్రభుత్వం ఏర్పడిన వంద రోజుల్లోనే వృద్ధాప్య పెన్షన్‌ను రూ.3 వేల నుంచి రూ.4 వేలకు పెంచారని, దివ్యాంగ పెన్షన్‌ను రూ.3 వేల నుంచి రూ.6 వేలకు పెంచడం జరిగిందని. శాశ్వత అంగవైకల్యం ఉన్నవారికి పెన్షన్ రూ.5 వేల నుంచి రూ.15 వేలకు పెంచి ఇంటి వద్దకే ప్రతి నెల మొదటి తేదీ ఉదయాన్నే క్రమం తప్పకుండా పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. మెగా డీఎస్సీ ద్వారా 16,400 పోస్టులు భర్తీకి ఉత్తర్వులు జారీ చేసిందన్నారు. పేదవారి ఆకలి తీర్చేలా రూ.5లకే నాణ్యమైన భోజనం అందించేందుకు రాష్ట్రవ్యాప్తంగా 175 అన్న క్యాంటీన్లు ఏర్పాటు చేశారన్నారు. ప్రజల ఆస్తులకు భద్రత కల్పిస్తూ ల్యాండ్ టైటిల్ యాక్టింగ్ రద్దు చేయడం జరిగిందన్నారు. ఇటీవల వచ్చిన వరద ముంపు ప్రాంతాల్లో సహాయక చర్యలు చేపట్టడంతో పాటు బాధితులకు పూర్తిస్థాయిలో ఆర్థిక సహాయం అందించడం జరుగుతుందన్నారు. కలెక్టర్ స్థానికులతో మాట్లాడారు. సామాజిక భద్రత పెన్షన్ పంపిణీ, ఇతర సంక్షేమ కార్యక్రమాల అమలు వివరాలు తెలుసుకున్నారు. పారిశుధ్య కార్మికులు సక్రమంగా వ్యర్థాలు తొలగించడం లేదని, కాలువలు శుభ్రపరచడం లేదని స్థానికులు జిల్లా కలెక్టర్‌కు తెలిపారు. అంకమ్మ నగర్‌లోని కాలువలన్నింటిని రెండు రోజుల్లో పూర్తిస్థాయిలో పూడిక తీసి శుభ్రం చేయాలని శానిటరీ సూపర్‌వైజర్‌ను కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో నగరపాలక సంస్థ అదనపు కమిషనర్ రాజ్యలక్ష్మీ, జడ్పీ డిప్యూటీ సీఈఓ మోహన్ రావు, వార్డు సచివాలయాల సూపరింటెండెంట్ శివన్నారాయణ, ఉపా సెల్ సూపరింటెండెంట్ వేణు బాబు, గుంటూరు పశ్చిమ మండల ఇన్‌చార్జ్ తహశీల్దార్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

చెంచులకు కనీస వసతులు కల్పించండి: కలెక్టర్

ధ్రువీకరణ సర్టిఫికెట్లు, మూడు వారాల్లోగా ఆధార్ కార్డులు-ఆయుష్మాన్ కార్డులు, నెల రోజుల్లోగా ఇంటింటికీ గ్యాస్ కనెక్షన్ అందించాలన్నారు. గతంలో ఎంపీ లావు శ్రీకృష్ణ దేవరాయలు చేసిన విజ్ఞప్తి మేరకు చిలకలూరిపేట, బొల్లాపల్లి మండలాల్లో ఇప్పటి వరకూ రికార్డులకెక్కని చెంచులను గుర్తించేందుకు సర్వే చేపట్టి వారం రోజుల్లోగా పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీశైలం ఐటీడీఏ ఏపీవో సురేశ్, గురజాల ఆర్డీవో రమణాకాంత్ రెడ్డి, జిల్లా గిరిజన సంక్షేమ అధికారి వరలక్ష్మి, హౌసింగ్ పీడీ శివలింగం, ఆర్డబ్ల్యూస్ డి.ఈ ఏడుకొండలు, ఆర్అండ్‌బి ఎస్.ఈ రాజా నాయక్, డీఎంహెచ్ఓ రవి, నరసరావు పేట డీఎల్డీవో వెంకట్ రెడ్డి, గురజాల డీఎల్డీవో గబ్రు నాయక్, డీఈవో వెంకటేశ్వర్లు, ఎంపిడివోలు తదితరులు పాల్గొన్నారు.

డివిజన్‌లో కలెక్టర్ పర్యటన

22ఎ నిషేధిత జాబితాలో ఉన్నందున క్రయవిక్రయాలకు ఎన్నో ఏళ్లుగా ఇబ్బందులు పడుతున్నామని కలెక్టర్‌కు తెలుపగా, ఆ ఫైలు పరిశీలించి అవసరమైన చర్యలు తీసుకుం టామని అన్నారు. స్థానిక నాయకులు దిలీప్ డివిజన్లో సమస్యలను కలెక్టర్ బాలాజీకి వివరించారు. ఈ పర్యటనలో మున్సిపల్ కమిషనర్ బాపిరాజు, జెడ్పీసి ఈట ఆనంద్ కుమార్, స్థానిక సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

క్లాప్ మిత్ర సిబ్బందికి వైద్య పరీక్షలు

విశాలాంధ్ర-ప్రత్తిపాడు : ఈదులపాలెం గ్రామ పంచాయతీ నందు స్వచ్ఛతా హి సేవ కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి వెళ్లి ప్రతి ఒక్కరూ ఇంటి నుంచి క్లాప్ మిత్రాలకు ఇచ్చే చెత్తను తడి, పొడిగా వేరు చేసి విడివిడిగా అందచేయాలని గ్రామ ప్రజలకు అవగాహన కల్పించడం జరిగింది. అనంతరం పంచాయతీ పరిధిలో గల క్లాప్ మిత్రా సిబ్బందికి వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పెదగొట్టిపాడు పిహెచ్‌సీ క్లస్టర్ డాక్టర్ హేమంత్ క్లాప్ మిత్రాలకు పలు వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రత్తిపాడు మండల స్వచ్ఛ భారత్ మిషన్ రిసోర్స్ కో-ఆర్డినేటర్ డి.శ్రీనివాసరావు, ఈదులపాలెం పంచాయతీ కార్యదర్శి పి.శివాజీ, నడింపాలెం ఎంఎల్‌హెచ్ఓ శివ సాయి, యనమదల సచివాలయ వి.అనిత, పలువురు ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

వంద రోజుల పాలనపై ప్రజలకు అవగాహన

విశాలాంధ్ర-మేడికొండూరు : సంక్షోభంలోనూ సంక్షేమం అందించి, అభివృద్ధికి రెక్కలు తొడిగి మొదటి 100 రోజుల్లోనే 'ఇది మంచి ప్రభుత్వమని ప్రజలు చేత అనిపించుకున్న ప్రభుత్వమని ఎమ్మెల్యే తెనాలి శ్రావణ్‌కుమార్ అన్నారు. మేడికొండూరు మండలం కొర్రపాడు గ్రామంలో వందరోజుల పాలనలో అమలు చేసిన పథకాలు గురించి శుక్రవారం ఇంటింటికి వెళ్లి ఆయన వివరించారు. అమ్మలా ఆదరించి అన్నం పెట్టే అన్న క్యాంటీన్ల ఆరంభం..ఇది మంచి ప్రభుత్వ ఘనత అని అన్నారు. అన్ని వర్గాలకు వంద రోజుల్లోనే మేలు చేకూర్చిన చంద్రబాబు నాయకత్వంలో పని చేస్తున్న మంచి ప్రభుత్వం అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మండల, గ్రామ, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పేదల పాలిట అక్షయపాత్రగా అన్న క్యాంటీన్లు: జీవీ

విశాలాంధ్ర-వినుకొండ: ముఖ్యమంత్రి చంద్రబాబు కలల ప్రాజెక్టుగా ప్రజలకు అందుబాటులోకి వచ్చిన అన్నక్యాంటీన్లు పేదల పాలిట అక్షయపాత్రగా టీడీపీ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు అభివర్ణించారు. అన్నక్యాంటీన్లపై కూడా జగన్ కక్షతీర్చుకోవడం దారుణమైన విషయమన్నారు. వినుకొండలోని తల్లి పిల్లల వైద్యశాల వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన అన్న క్యాంటీన్‌ను శుక్రవారం ఎమ్మెల్యే ఆయన ప్రారంభించారు. పలువురికి స్వయంగా అల్పాహారం వడ్డించారు. అనంతరం పేదలతో మాట్లాడి వారి సమస్యలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడిన ఆయన అన్ని దానాల్లో కంటే అన్న దానం చాలా గొప్పదన్నారు. సమాజమే దేవా

లయం ప్రజలే దేవుళ్లు అని చాటిచెప్పిన మహా నాయకుడు అన్న ఎన్టీఆర్ అని, ఆయన బాటలో సమాజంలో ఉన్న పేదలను గౌరవించాల్సిన అవసరం ఉందన్నారు. జగన్ తన తండ్రి రాజశేఖ ర్‌రెడ్డి ఫొటోలు పెట్టుకొని అన్న క్యాంటీన్లు మూసి వేయించడం సిగ్గుచేటన్నారు. పేదవాడికి కడుపునిండా అన్నం పెట్టడం తప్పా అని ప్రశ్నించారు. రూ.5కే అన్నం పెట్టి పేదల ఆకలి తీర్చే గొప్ప పథకాన్ని మూసేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అందుకే ప్రజలు 93% సీట్లు ఇచ్చి ఎన్డీయే ప్రభుత్వాన్ని ఆశీర్వదించారన్నారు. ఎన్డీయే ప్రభుత్వంపై ప్రజలు పెట్టుకున్న నమ్మకాన్ని చంద్రబాబు, పవన్ నిలబెట్టుకున్నారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో వినుకొండ మున్సిపల్ కమిషనర్ సుభాష్ చంద్రబోస్, జనసేన పార్టీ సమన్వయకర్త కొణిజేటి నాగ శ్రీను రాయల్, బిజెపి నాయకులు మేడం రమేష్, పట్టణ టిడిపి అధ్యక్షుడు పఠాన్ అయూబ్ ఖాన్, పీవీ సురేష్ బాబు, షమీంఖాన్, గంధం కోటేశ్వరరావు, వాసిరెడ్డి లింగమూర్తి, గట్టుపల్లి శ్రీనివాసరావు, పువ్వాడ కృష్ణ పలువురు టిడిపి నాయకులు , క్యాంటీన్ నిర్వాహకులు కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

సంక్షోభం నుంచి సంక్షేమం దిశగా ప్రయాణం

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : సంక్షోభం నుంచి సంక్షేమం దిశగా ప్రభుత్వం ప్రయాణిస్తుందని, 2024 ఎన్నికల ఫలితాలు రాక్షస పాలకులపై ప్రజా తిరుగుబాటు అని టీడీపీ గుంటూరు నగర అధ్యక్షులు డేగల ప్రభాకర్ అన్నారు. శుక్రవారం అర్బన్ పార్టీ కార్యాలయంలో ప్రభాకర్ విలేకర్లతో మాట్లాడారు. ప్రజలు ఇచ్చింది అధికారం కాదని, రాష్ట్ర పునర్ నిర్మాణం అనే సమున్నత బాధ్యత అని భావించి కూటమి ప్రభుత్వం పాలన సాగిస్తుంద న్నారు. 10 లక్షల కోట్ల అప్పులు, గాడి తప్పిన వ్యవస్థలు, అస్తవ్యస్తంగా ప్రభుత్వ శాఖలు, పెండింగ్ బిల్లులు అనేక సవాళ్లను విసిరినా...అనుభవంతో

అందరి సహకారంతో రాష్ట్ర పరిపాలన సాగుతుంద న్నారు. ఒక్కో ఇటుక పేర్చుతూ మళ్లీ రాష్ట్రాన్ని నిలబెట్టేందుకు కూటమి ప్రభుత్వం శ్రమిస్తోందని, ప్రజల నమ్మకం ఒమ్ముకాలేదని, 100 రోజుల్లోనే ప్రజల కోసం ప్రభుత్వం వేయి అడుగులు వేసిందన్నారు. అందుకే ప్రజల్లో ఒక నమ్మకం, సంతృప్తి, సంతోషం, భద్రత కనిపిస్తోందన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్రం అండతో సంక్షేమం, అభివృద్ధి, పెట్టుబడులు, ప్రజాస్వామ్య పరిరక్షణ దిశగా అడుగులు వేస్తోందని, పేదల సేవ పేరుతో పింఛన్ల పంపిణీకే ఏడాదికి రూ.34 వేల కోట్లు ఖర్చు పెడుతున్న ప్రభుత్వం కూటమి ప్రభుత్వమని, పెత్తందారులు కూల్చిన అన్న క్యాంటీన్లు, పేదల కోసం మళ్లీ ప్రారంభించిన ప్రభుత్వం కూటమి ప్రభుత్వమని ప్రశంసించారు.

28న సంక్షేమ పథకాల అమలుకు అవగాహన సదస్సు

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : స్థానిక అమరావతిరోడ్డులో ఉన్న మదర్‌థెరిస్సా కమ్యూనిటీ హాలు నందు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సంక్షేమ పథకాల అమలుకు సంబంధించిన అవగాహన సదస్సు ఈ నెల 28న శనివారం ఉదయం 10.30 గంటలకు రాష్ట్రీయ మహాజన (ఆర్ఎంఎస్)సమితి ఆధ్వర్యంలో జరగనుందని రాష్ట్రీయ మహాజన సమితి వ్యవస్థాపక అధ్యక్షులు కంభం ఆనంద్‌కుమార్ తెలిపారు. ఈ మేరకు శుక్రవారం స్థానిక లాడ్జిసెంటర్‌లో ఉన్న భీమ్‌సేన కార్యాలయం నందు సదస్సుకు సంబంధించిన కరపత్రాన్ని ఆయన

ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కంభం ఆనంద్ కుమార్ మాట్లాడుతూ ఈ నెల 28న జరిగే అవగాహన సదస్సుకు గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గళ్ళా మాధవి, ప్రత్తిపాడు ఎమ్మెల్యే బూర్ల రామాంజనేయులు, తాడికొండ ఎమ్మెల్యే తెనాలి శ్రావణ్‌కుమార్ ముఖ్య అతిథులుగా పాల్గొంటార న్నారు. అదేవిధంగా అన్ని బ్యాంకులకు సంబంధించిన ఎల్‌డీఎంలు, జిల్లా పరిశ్రమల శాఖ జీఎంలు, అదేవిధంగా నాబార్డు బ్యాంక్ ఏజీఎంలు, సీనియర్ హైకోర్టు అడ్వకేట్, టీడీపీ బహుజన నాయకురాలు చందోలు శోభారాణి, వివిధ ప్రజా సంఘాల నాయకులు, దళిత, మహిళా నాయకురాళ్లు పాల్గొంటారని ఆయన పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో అవగాహన సదస్సును విజయవంతం చేయాలని ఆయన కోరారు. పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో గర్నెపూడి యోహాను, కంభంపాటి వెంగళరావు, శ్రీపతి రాంబాబు, పరిమి ప్రశాంతి, యోసోబు, బండి అమర్, కె.రాజ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

'ఇది మంచి ప్రభుత్వం' కు అపూర్వ స్పందన : ఎమ్మెల్యే

విశాలాంధ్ర-గుంటూరు సిటీ: "ఇది మంచి ప్రభుత్వం" పేరుతో ప్రజలలోకి వెళ్తుంటే వారి నుండి అపూర్వ స్పందన లభిస్తుందని, ప్రభుత్వం వచ్చిన వందరోజుల్లోనే ప్రజల్లోకి నేరుగా వెళ్లి ప్రభుత్వ పనితీరు గురించి అడుగుతున్నామంటే అది మా నిజాయితీ, నిబద్ధతకు నిదర్శనం అని ఎమ్మెల్యే గళ్లా మాధవి పేర్కొన్నారు. ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ఏర్పడి నేటికీ వంద రోజులు అయిన సందర్భంగా

ఎమ్మెల్యే మాధవి ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమం పేరుతో ప్రజల్లోకి వెళ్లారు. శుక్రవారం 24వ డివిజన్ అంకమ్మ నగర్ నుండి ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. టీడీపీ నాయకులు సింహాద్రి కనకాచారి, కోవెలమూడి రవీంద్ర, రాజీవ్ ఆనంద్, మానుకొండ శివ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

తులసీ యోగిష్ చంద్ర జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : తులసి సీడ్స్ మేనేజింగ్ డైరెక్టర్ తులసి యోగిష్ చంద్ర జన్మదిన వేడుకలు స్థానిక అరండల్ పేటలోని యోగి భవన్‌లో శుక్రవారం ఘనంగా జరిగాయి. తులసి కార్యాలయ సిబ్బంది, మిత్రులు, అభిమానుల సమక్షంలో కేక్ కట్ చేసిన యోగిష్ జ్ఞాపకాలు, అనుభూతులను పంచుకున్నారు. ప్రముఖులు, శ్రేయోభిలాషులు, అభిమానులు యోగిష్‌ను సత్కరించి తమ అభిమానాన్ని చాటుకున్నారు. తులసి యోగిష్ మాట్లాడుతూ తాను తన సోదరుడు తులసి కృష్ణ చైతన్య తులసి గ్రూప్ సంస్థలను ఎంతో బాధ్యతతో తమ తండ్రి తులసి రామ చంద్ర ప్రభు ఆశయాలకు అనుగుణంగా అత్యుత్తమ నాణ్యతతో ఉత్పత్తులను వినియోగదారులకు అందజేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ రాజకీయ నాయకులు టీవీ రావు, చందు సాంబశివరావు,

ఏటుకూరు మాజీ సర్పంచ్ ఉగ్గిరాల సీతారామయ్య, మలిశెట్టి సుబ్బారావు, తోట రామకృష్ణ, తోట సుబ్బారావు, తోట శ్రీనివాస్, పసుపులేటి రమణయ్య, విష్ణుమొలకల ప్రసాద్, బైరిశెట్టి మల్లికార్జున రావు, సుప్రీం సర్జికల్స్ జవహర్, పోలినేని సాంబశివరావు, మాగం టి సుధాకర్ యాదవ్, దళవాయి సుబ్రహ్మణ్యం, మామిడాల రాజేష్, షేక్ ఖాసిం, చిట్టిప్రోలు శ్రీధర్, ఉగ్గిరాల రాజా, ఉగ్గిరాల కోటేశ్వరరావు, బొక్కిసం శివరాం తదితరులు పాల్గొన్నారు.

CHANGE OF NAME

I, **MOHAMMAD NAZNEE** (Old Name), D/o. **Rahiman Shariff Mohammad**, Resident of Door No.5-60-65, Cobaldpet 5th Line, Guntur, Guntur District - 522002, Andhra Pradesh. I have changed my name as **SHAIK NAZNEEN** (New Name) D/o. **Rahiman Shariff Mohammad.** Hereafter my name is known as **SHAIK NAZNEEN** (New Name) D/o. **Rahiman Shariff Mohammad.**

CHANGE OF NAME

I, **JUTTIGA YAASWIN SOWMLIY** (Old Name), D/o. **Juttiga Venkata Radha Krishna**, Resident of Door No.9-480, 2nd Line, C.R. Colony, Chilakaluripet, Palnadu District - 522616, Andhra Pradesh. I have changed my name as **JUTTIGA YAASWIN SOWMILY** (New Name), D/o. **Juttiga Venkata Radha Krishna.** Hereafter my name is known as **JUTTIGA YAASWIN SOWMILY** (New Name), D/o. **Juttiga Venkata Radha Krishna.**

CHANGE OF NAME

I, **CHIRANJI LAL** (Old Name), S/o. **Dhanraj Jain**, Resident of Flat No.1-A, D.No.17-12-784, Akshaya Residency Leela Homes, 3/7 Vidya Nagar, Guntur - 522007, Guntur District, Andhra Pradesh. I have changed my name as **CHIRANJI LAL JAIN** (New Name) S/o. **Dhanraj Jain.** Hereafter my name is known as **CHIRANJI LAL JAIN** (New Name) S/o. **Dhanraj Jain.**

అసభ్య ప్రవర్తనపై ఫిర్యాదు

విశాలాంధ్ర-మంగళగిరి : పట్టణ పరిధిలోని ఒక ప్రైవేట్ జిమ్ సెంటర్‌లో నిర్వాహకులు మహిళ పట్ల అసభ్యంగా ప్రవర్తిస్తున్నారని పట్టణ పోలీస్ స్టేషన్‌లో గురువారం రాత్రి ఓ మహిళ ఫిర్యాదు చేసింది. పట్టణ సీఐ డి.వినోద్ కుమార్ మహిళ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. కాగా ఈ ఘటనపై నిర్వాహకులు స్పందిస్తూ గత పది రోజుల క్రితం ట్రైనర్‌కు మహిళకు జరిగిన సంభాషణలను ఆమె వక్రీకరిస్తూ నిర్వాహకులుపై, జిమ్ముపై ఆరోపణలు చేస్తుందని తెలిపారు.

ఇంట్లో చోరీ

విశాలాంధ్ర-పొన్నూరు : విద్యానగర్‌లో గురువారం అర్ధరాత్రి ఆత్మాల శేషారత్నం ఇంటిలో చోరీ జరిగింది. గురువారం శేషారత్నం కుటుంబంతో సహా ఊరు వెళ్లి శుక్రవారం వచ్చి చూసేసరికి ఇంటి వెనక కిటికీ పగలగొట్టి దొంగలు ఇంట్లో చొరబడి 5 సవర్ల బంగారం, రూ.50 వేల నగదు చోరీ చేసినట్లు గ్రహించారు. శేషారత్నం అర్బన్ పోలీసులుకు ఫిర్యాదు చేశాడు. పోలీసులు ఘటనా స్థలానికి వచ్చి పరిశీలిస్తున్నారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

ఫ్రైడే డ్రైడే అవగాహన ర్యాలీ

విశాలాంధ్ర-తెనాలి : 16వ వార్డు చినరావూరుతోట, వైకుంఠ పురం కాలనీ ప్రాంతాలలో శుక్రవారం ఫ్రైడే డ్రైడే ఇంటింటి అవగాహన ర్యాలీ 16వ వార్డు కౌన్సిలర్ దివి అనిత అధ్య ర్యంలో జరిగింది. ఈ కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ దోమలు ప్రజారోగ్యానికి ప్రథమ శత్రువులన్నారు. ప్రజలు తమ ఇంటిలోనూ పరిసర ప్రాంతాలలోనూ నీటి నిల్వలు లేకుండా చూసుకోవాలన్నారు. మున్సిపల్ కమిషనర్ బండి శేషన్న మాట్లాడుతూ మహిళలు ప్రత్యేక శ్రద్ధ వహించి నీటి నిల్వలు లేకుండా జాగ్రత్తలు తీసుకుంటే తమ కుటుంబాన్ని ఆరోగ్యవంతంగా తీర్చిదిద్దుకోవచ్చన్నారు. ఆరోగ్యాధికారి డా. కారుమూరు హెలెన్‌నిర్మల మాట్లాడుతూ డెంగ్యూ వ్యాధికి కారకలైన లార్వాలను ప్రత్యక్షంగా చూపించి వాటి చర్యల గురించి వివరించారు. కార్యక్రమంలో సబ్ యూనిట్ అధికారి శ్రీకంఠ ఉమాకాంత్, అందె బాలచంద్రమౌళి, శానిటరి ఇన్‌స్పెక్టర్ రవికుమార్, చంద్రశేఖర్, రత్నాకరరావు, షేక్ బాషీద్, సచివాలయ ఆరోగ్య కార్యదర్శి మాధవి, ఆషా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

గుర్తు తెలియని వృద్ధుడి మృతి

విశాలాంధ్ర-మంగళగిరి : అనారోగ్యంతో గుర్తుతెలియని వృద్ధుడు మృతిచెందాడు. వివరాలు ఇలా ఉన్నాయి. ఎన్నారై అండర్ పాస్ దగ్గర గుర్తుతెలియని వృద్ధుడు గతకొద్ది రోజులుగా ఉంటున్నాడు. ఆరోగ్యం బాగోలేకపోవడంతో అతనిని 108 అంబులెన్స్ ద్వారా గుంటూరు ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకువెళ్లారు. అక్కడ చికిత్సపొందుతూ ఈ నెల 17వ తేదీ మృతిచెందాడు. ఈ గుర్తుతెలియని వృద్ధుడు తాలూకా బంధువులు తెలిసిన వారు ఎవరైనా గుర్తించిన యెడల మృతదేహం గుంటూరు ప్రభుత్వ హాస్పిటల్ మార్చురీలో ఉందని మంగళగిరి రూరల్ ఎస్సై సీహెచ్ వెంకట్ తెలిపారు. వివరాలకు మంగళగిరి రూరల్ సీఐ వై .శ్రీనివాసరావు 8688831360, మంగళగిరి రూరల్ ఎస్సై సీహెచ్ వెంకట్ 8688831363, మంగళగిరి రూరల్ పోలీస్ స్టేషన్‌లో సంప్రదించాలని ఎస్సై కోరారు.

పౌష్టికాహారంపై అవగాహన

విశాలాంధ్ర-అమరావతి : బాలింతలు, గర్భిణీలకు పౌష్టిక ఆహార అవసరంపై శుక్రవారం అమరావతిలోని అంగన్‌వాడీ కేంద్రం వద్ద ఎస్‌కే పెద్ద హిమాంబి అధ్యక్షతన అంగన్‌వాడీ కార్యకర్తల ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని నిర్వహించారు. మానసిక ఒత్తిళ్లను తట్టుకునే విధంగా యోగాతో పాటు పౌష్టికాహారంపై అవగాహన కల్పించారు. అంగన్‌వాడీ టీచర్స్ దుర్గ, లక్ష్మీకుమారి, స్వర్ణ భారతి, వసంతకుమారి, టి.త్రిష, సామ్రాజ్యం, కె.నాగమణి, లీలాకుమారి పాల్గొన్నారు.

అక్కినేని చిత్రంతో పోస్టల్ స్టాంప్ విడుదల చేయండి

విశాలాంధ్ర, తెనాలి : శుక్రవారం రత్న ఫార్చ్యున్ కళ్యాణమండపంలో అక్కినేని శతజయంతి వేడుకలు జరిగాయి. అక్కినేని నాగేశ్వరరావు శతజయంతి సందర్భంగా ఆయన చిత్రంతో పోస్టల్ స్టాంప్ విడుదల చేయాలని మా-ఎపి తీర్మానాన్ని ఆమోదించిందని మా-ఎపి వ్యవస్థాపకులు దిలీప్‌రాజా చెప్పారు. ఆమోదించిన తీర్మానాన్ని భారత ప్రభుత్వానికి పంపించిన ట్లుగా తెలిపారు. ఆయన మాట్లా డుతూ పాత్రకు ప్రాణం పోసిన మహన టుడు అక్కినేని అని కొని యాడా రు. ఆయన నటన ఎవరెస్ట్ అంత ఎత్తులోనూ, మహాసముద్ర మంత వైశాల్యంలో ఉండటం జగమెరిగిన సత్యం అన్నారు. ప్రముఖ పారిశ్రామికవేత్త కొత్త సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ దేవ దాసు, ప్రేమాభిషేకం, ప్రేమనగర్, మాయాబజార్, మేఘసందేశం లాంటి సినిమాలు తెలుగు చలన చిత్ర సీమలో చెరగని ఆస్తి అన్నారు. పద్మశ్రీ, పద్మవిభూషణ్, దాదాసాహెబ్ ఫాల్కే, పద్మభూషణ్ అవార్డులు అక్కినేనిని వరించాయని చెప్పారు. కార్యక్రమంలో రత్నాకర్, వెలగా సుభాష్‌చంద్ర బోస్, మిలటరీ ప్రసాద్, రావూరి సురేష్‌బాబు, బెల్లంకొండ వెంకట్, కొండముది జయకర్, డాక్టర్ భూషణం, రమ ణయ్య, బసవయ్య పాల్గొన్నారు. ముందుగా అక్కినేని చిత్రపటానికి ఘన నివాళులర్పించారు.

ప్రజా సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యం : ఎమ్మెల్యే

విశాలాంధ్ర-నరసరావుపేట: రాష్ట్రంలో ప్రజా సంక్షేమమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం మంచి పాలన అందిస్తుందని ఎమ్మెల్యే డా.చదలవాడ అర విందబాబు అన్నారు. 'ఇది మంచి ప్రభుత్వం' కార్యక్రమం నరసరావుపేట పట్టణంలో స్థానిక 03,11 వార్డుల్లో శుక్రవారం ప్రారంభించగా ఎమ్మెల్యే చదలవాడ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. 100 రోజుల పాలనలో సీఎం చంద్రబాబు అనేక సంక్షేమ పథకాలతో ప్రజల చేత 'ఇది మంచి ప్రభుత్వం' అని అనిపించుకుంటుందన్నారు. అవ్వ తాతల పెన్షన్ 4000, వికలాంగుల పెన్షన్ 6000, లక్షలాది మంది పేదల ఆకలి తీర్చే 'అన్న క్యాంటీన్లు', యువత భవిష్య త్తుకు 'మెగాడీఎస్సీ' ప్రజల ఆస్తుల భద్రతకు ల్యాండ్ టైటిలింగ్ యాక్టర్ వద్దు, వరద బాధితులను ఆదుకోవడం లాంటి అనేక కార్యక్రమాలతో ముందుకు సాగుతుందన్నారు. అధికారులు, కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

తిరుమల లడ్డు ప్రసాదంపై విచారణ జరపాలి: గోపి రెడ్డి

విశాలాంధ్ర-నరసరావుపేట: కలియుగ దైవం తిరుమల వెంకటేశ్వర స్వామి లడ్డు ప్రసాదంపై టిడిపి శ్రేణులు చేస్తున్న ఆరోపణలపై ప్రభుత్వం విచారణ జరిపి నిగ్గు తేల్చాలని మాజీ ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. స్థానిక వైసీపీ కార్యాలయంలో శుక్రవారం జరిగిన పత్రికా విలేకరుల సమావేశంలో గోపిరెడ్డి మాట్లాడుతూ తిరుమల తిరుపతి దేవస్థానం లడ్డు ప్రసాదంపై ముఖ్యమంత్రి చంద్రబాబు చేసిన తీవ్రమైన ఆరోపణలు వెంకటేశ్వర స్వామి భక్తుల మనోభావాలు దెబ్బతీసే విధంగా ఉన్నాయని అన్నారు. పవిత్ర తిరుమల లడ్డు ప్రసాదం పై ఏ భక్తుడికి కూడా వాసన కానీ, రుచిలో తేడాగాని, ఎటువంటి అనుమానం రాలేదు. కేవలం రాజకీయ కోణంలోనే జగన్మోహన్ రెడ్డిపై తీవ్ర విమర్శలు చేస్తున్నారు. ఈ ఆరోపణల పై స్పందించిన వైవి సుబ్బారెడ్డి, భూమన కరుణాకర్ రెడ్డి చంద్రబాబు నాయుడు చేసిన ఈ తీవ్ర ఆరోపణలపై స్పందించి నిజా నిజాలు నిగ్గు తేల్చాలని, శ్రీవారి పాదాల ముందు మేము ప్రమాణం చేయడానికి సిద్ధమని మీరు కూడా ప్రమాణం చేయాలనీ ఛాలెంజ్ విసిరారని, చంద్రబాబు నాయుడు ఈ చాలెంజ్ స్వీకరించాలని అన్నారు. ఆరోపణలపై ప్రభుత్వం నిజా ,నిజాలు వెంటనే నిగ్గు తేల్చి, హిందువుల మనోభావాలు కాపాడాలని తెలిపారు.

పశువైద్య శిబిరాలతో రైతుకు ఆర్థిక లబ్ధి

విశాలాంధ్ర-వినుకొండ రూరల్ : పశువైద్య శిబిరాల ఏర్పాటు రైతులకు ఆర్థికంగా లాభసాటిగా ఉంటుందని నరసరావుపేట పశువైద్య ఉప సంచాలకులు డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ పి.రామారావు తెలిపారు. పెదకంచర్ల గ్రామంలో శుక్రవారం గర్భకోశ వ్యాధుల చికిత్స శిబిరం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా నరసరావుపేట పశువైద్య ఉప సంచాలకులు డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ రామారావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా 50 గేదెలకు గర్భకోశ పరీక్షలు నిర్వహించి, ల్యాబ్ పరీక్షలు నిర్వహించి, చికిత్స అందజేసి ఉచితంగా మందులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఈపూరు మండలం సహాయ సంచాలకులు డాక్టర్ పి.శ్రీనివాసమూర్తి, వినుకొండ మండలం పశువైద్య అధికారి డాక్టర్ బిల్లా శేఖర్, కొండ్రముట్ల పశువైద్య అధికారి వి.గోపాల్ నాయక్ పాల్గొన్నారు.

పాస్‌పోర్ట్ పోయినది

గుంటూరు సిటి, పొన్నూరు రోడ్డు, ముస్లిం కాలేజీ ఎదురు, ఫ్లాట్ నెం.88రు కాపురస్తులు **షేక్ మస్తాన్** గారి కుమారుడు **అబ్దుల్ షుకూర్ (సెల్: 9703008929)** అను నేను నా పేరిట గల **పాస్‌పోర్ట్ నెం. E4970323** ఒరిజినల్‌ను **ది.02-09-2024**న చౌత్రా సెంటర్ నుండి మున్సిపల్ కార్పొరేషన్ ఆఫీసు, గుంటూరుకు టూవీలర్‌పై వచ్చుచుండగా మార్గమధ్యలో పోయినది. ఎవరికైనా దొరికిన యెడల పై చిరునామాలో తెలియజేయగలరు.

శత వసంతాల విద్యావంతురాలికి ఘన సత్కారం

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : సరిగ్గా 100 సంవత్సరాల క్రితం సెప్టెంబర్ 20వ తేదీ 1924 ఉంగ్రాల్ల తద్దె నాడు సత్ బ్రాహ్మణ కుటుంబంలో దొంతరాజు (శ్రీరాములు, మీనాక్షమ్మ దంపతులకు జన్మించిన కీర్తిశేషులు ముప్పాళ్ళ మనోహరరావు సతీమణి ముప్పాళ్ళ అరుంధతి దేవికి కుమారులు, కుమార్తెలు, కుటుంబ సభ్యులు, బంధువులు ఘనంగా సత్కరించి పాదాభివందనాలు తీసుకొని ఆశీస్సులు పొందారు. స్థానిక బ్రాడీపేట బ్రాహ్మణ సేవా సమితి సమావేశ మందిరంలో జరిగిన ఈ వేడుకలలో పాల్గొన్న ప్రముఖ హైకోర్టు న్యాయవాది కవిపురపు పట్టాభి రాముడు మాట్లాడుతూ అరుంధతి దేవి పెద్ద బాలశిక్ష కంఠస్థం చేయడంతో పాటు రామాయణ భారత భాగవత పురాణ గ్రంథాలను వల్లెవేశారన్నారు. గాంధీ మహాత్ముని పిలుపు మేరకు స్వరాజ్య సంగ్రామంలో ఉన్నవ లక్ష్మీ నారాయణ లక్ష్మీ బాయమ్మ, వావిలాల గోపాలకృష్ణయ్య వంటి సమరయోధులతో కలసి పాల్గొన్నారు. ఈ కార్యక్ర మంలో అరుంధతి దేవి వారసులు గోపాల కృష్ణమూర్తి, రామా రావు, శివప్రసాద్, ప్రభాకరరావు, శ్రీనివాసరావు, లక్ష్మీనా రాయణ, కవిపురపు రుక్మిణిదేవి ఆంజనేయులు, చింతపల్లి శకుంతల, శంకర్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

Protium ప్రొటియం ఫైనాన్స్ లిమిటెడ్

(పూర్వం గ్రోత్ సోర్స్ ఫైనాన్షియల్ టెక్నాలజీస్ లిమిటెడ్‌గా తెలిసినది) నిర్లాన్ నాలెడ్జ్ పార్క్ (ఎన్‌కెపి) బి-2, ఏడవ అంతస్తు, పహాడి గ్రామం, ది వెస్ట్రన్ ఎక్స్‌ప్రెస్ హైవే మీదుగా, కమా ఇండస్ట్రియల్ ఎస్టేట్, గొరెగావ్ (ఇ), ముంబై, మహారాష్ట్ర-400063

స్వాధీనత ప్రకటన (స్థిరాస్తి కొరకు)

(సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ నిబంధనలు, 2002 యొక్క నిబంధన 8(1)తో చదివే అనుబంధం-4 ప్రకారం) ప్రొటియం ఫైనాన్స్ లిమిటెడ్ (పూర్వం గ్రోత్ సోర్స్ ఫైనాన్షియల్ టెక్నాలజీస్ లిమిటెడ్) (ఇక మీదట "ప్రొటియం ఫైనాన్స్ లిమిటెడ్" గా చదువుకొనునది) అధికారిగా దిగువ సంతకందారు సెక్యూరిటైజేషన్ అండ్ రికనస్ట్రక్షన్స్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 (యాక్ట్ 54 ఆఫ్ 2002) (సర్ఫేశీ చట్టం) మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధనలు, 2002, నిబంధన 3తో చదివే సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించి రుణగ్రహీతలు **విజయ డాక్యుమెంట్ రైటర్** మరియు సహ-రుణగ్రహీతలు **1.సత్యవాణి బూరెళ్ల 2. బూరెళ్ల ఆకాష్ కుమార్ 3.బూరెళ్ల యువరత్న సాగర్** లకు లోన్ ఎకౌంట్ నెం. GS032LAP1327357 కు సంబంధించి నోటీసులో ప్రస్తావించబడినట్లుగా **జూన్ 12, 2024** నాటికి రూ.**5128859.11/- (యాభై ఒక్క లక్షల ఇరవైఎనిమిది వేల ఎనిమిది వందల యాభై తొమ్మిది రూపాయలు మాత్రమే)** లను నోటీసు అందిన **60 రోజుల్లోగా** తిరిగి చెల్లించ వలసిందిగా పిలుపునిస్తూ జూన్ 19, **2024** న **డిమాండ్ నోటీసు** జారీ చేయడమైనది. రుణగ్రహీతలు బకాయి మొత్తాన్ని తిరిగి చెల్లించడంలో విఫలమైనందున నిబంనధనల్లో పేర్కొన్న నిబంధన 9తో చదివే చట్టం యొక్క సెక్షన్ 13(4) కింద అతను/ఆమెకు సంక్రమించిన అధికారాలను వినియోగించి ఈ కింద వివరించబడిన ఆస్తిని దిగువ సంతకందారు సెప్టెంబరు **19, 2024** న స్వాధీనం చేసుకున్నట్లు రుణగ్రహీతలు మరియు సాధారణ ప్రజలకు ఇందుమూలంగా నోటీసు ఇవ్వడమైనది. ఈ ఆస్తితో ఎటువంటి లావాదేవీలు నిర్వహించరాదని, ఈ ఆస్తితో ఏదేని లావాదేవీలు **జూన్ 12, 2024 నాటికి రూ.5128859.11/- (యాభై ఒక్క లక్షల ఇరవైఎనిమిది వేల ఎనిమిది వందల యాభై తొమ్మిది రూపాయలు మాత్రమే)** మరియు దీనిపై భవిష్యత్తు వడ్డీ ప్లస్ వ్యయాలు, చార్జీలు వెచ్చించిన ఖర్చులకు గాను **ప్రొటియం ఫైనాన్స్ లిమిటెడ్** చార్జికి లోబడి వుంటాయని ప్రత్యేకించి రుణగ్రహీత(లు)ను, మరియు సాధారణ ప్రజలను ఇందుమూలంగా హెచ్చరించడమైనది.

స్థిర ఆస్తి వివరాలు : గుంటూరు జిల్లా, పొన్నూరు మున్సిపాలిటీ మరియు పొన్నూరు ఎస్.ఆర్.ఓ పరిధిలో వార్డ్ నం.15, పన్ను రశీదు ప్రకారం డి.నం.24 నందు 119 చదరపు గజాలు లేదా 99.499 చదరపు మీటర్ల విస్తీర్ణంలో నిర్మించబడిన డోర్ సం.24-8-19, అసెస్‌మెంట్ సం. 1025002849 ఆధారంగా జి+2 అంతస్తులు కలిగియున్న ఆర్‌సిసి పైకప్పు నివాసిత భవనం. **హద్దులు:** తూర్పు: మున్సిపల్ రోడ్డు, -17-0 అ॥లు, దక్షిణం: ఈ ఆస్తి మరియు పి/ఓ గంజాం పద్మావతి ఆస్తి మధ్య ఉమ్మడి గోడ-63-0 అ॥లు, పడమర: మున్సిపల్ రోడ్డు, 17-0 అ॥లు, ఉత్తరం: మున్సిపల్ రోడ్డు-63-0 అ॥లు.

తేదీ: 19 సెప్టెంబరు, 2024
ప్రదేశం: పొన్నూరు, ఆంధ్రప్రదేశ్

ప్రొటియం ఫైనాన్స్ లిమిటెడ్ తరఫున
(అధీకృత అధికారి)

UNITY Small Finance Bank

యూనిటీ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్
కార్పొరేట్ ఆఫీస్: సెంట్రమ్‌హౌస్, విద్యానగరి మార్గ్, కలీనా, శాంటాక్రూజ్ (ఇ), ముంబై-400098

లాంఛనప్రాయ స్వాధీనత ప్రకటన (స్థిర ఆస్తుల కొరకు) రూల్ 8(1) చూడుము

సెక్యూరిటైజేషన్ అండ్ రికన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధనలు- 2002 యొక్క నిబంధన 3 తో చదివే సెక్షన్ 13(12) కింద సంక్రమించిన అధికారాలను వినియోగించి **యూనిటీ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్** యొక్క అధీకృతఅధికారిగా దిగువ సంతకందారు, ఈ కింద ప్రస్తావించిన రుణగ్రహీత(లు) / సహ-రుణగ్రహీతలు/హామీదారులకు కింద పేర్కొన్న తేదీలో డిమాండ్ నోటీసు జారీచేయడమైనది. సదరు నోటీసు అందుకున్న తేదీ నుంచి 60 రోజుల్లోగా నోటీసులో పేర్కొన్న బకాయి మొత్తాన్ని చెల్లించవలసిందిగా పిలుపునివ్వడమైనది. రుణగ్రహీత(లు) / సహ-రుణగ్రహీతలు/హామీదారులకు బాకీ మొత్తాన్ని తిరిగి చెల్లించడంలో విఫలమైనందున సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధనలు,2002 యొక్క నిబంధన 8తో చదివే పేర్కొన్న చట్టం లోని సెక్షన్ 13 (4) కింద సంక్రమించిన అధికారాలను వినియోగించి, కింద వివరించిన ఆస్తిని దిగువ పేర్కొన్న తేదీన ఈ కింద పేర్కొన్న ఆస్తిని స్వాధీన పర్చుకోవడమైనదని రుణగ్రహీత(లు) / సహ-రుణగ్రహీతలు/హామీదారులకు మరియు సాధారణ ప్రజానీకానికి తెలియజేయడమైనది. ఈ ఆస్తితో ఎటువంటి లావాదేవీలు నెరపరాదని మరియు ఆస్తితో ఎటువంటి లావాదేవీలైనా ఈ కింద వివరించిన బకాయి మొత్తం మరియు దానిపై వడ్డీకి గాను **యూనిటీ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్** చార్జికి లోబడి ఉండునని ఇందుమూలంగా ప్రత్యేకించి రుణగ్రహీత(లు) / సహ-రుణగ్రహీతలు/హామీదారులను మరియు సాధారణ ప్రజలను హెచ్చరించడమైనది. హామీగా పెట్టిన ఆస్తులను విడిపించుకోడానికి అందుబాటులో ఉన్న సమయానికి సంబంధించి చట్టంలోని సెక్షన్-13, ఉప సెక్షన్ 8 యొక్క నిబంధనల్ని గమనించవలసిందిగా రుణగ్రహీత'లు/సహ-రుణగ్రహీత'లు/హామీదారులను కోరడమైనది.

రుణగ్రహీత/సహ-రుణగ్రహీతలు/ హామీదారుల పేరు/రుణఖా సంఖ్య	హామీగాపెట్టిన/ తనఖా పెట్టబడిన ఆస్తి(లు) వివరాలు	డిమాండ్ నోటీసు తేదీ మరియు బకాయి మొత్తం
1. పద్మావతి హోటల్ అండ్ కూల్‌డ్రింక్స్ 2. భీమవరపు పద్మావతి 3. భీమవరపు జవహర్‌రెడ్డి రుణఖాతా సంఖ్య: USFBVJWLOAN 000005005463 స్వాధీనత తేదీ: 17/09/2024	గుంటూరు జిల్లా నల్లపాడు సబ్ జిల్లా, రావెల గ్రామ పంచాయతీ ఏరియా, రావెల గ్రామంలో డి.నం.232/1, ఎసి 21.51 సెంట్ల విస్తీర్ణం నుండి 168.4/9 చదరపు గజాల విస్తీర్ణపు స్థలంలో డోర్ నం.4-133, అసెస్‌మెంట్ నం.529 ఆధారంగా ఉన్న ఆర్‌సిసి భవనంతో ఉన్న స్థిర ఆస్తి మొత్తంగా. **హద్దులు: (తనఖా ఒప్పందం ప్రకారం): తూర్పు:** మారెళ్ల కోటిరెడ్డికి చెందిన స్థలం-6', పడమర: పంచాయతీ బజార్-31', **ఉత్తరం:** కల్లి సుబ్బారెడ్డికి చెందిన ఇంటిగోడ-46'5"; **దక్షిణం:** మారెళ్ల కోటిరెడ్డికి చెందిన స్థలం-12', **మళ్లీ దక్షిణం:** మారెళ్ల కోటిరెడ్డికి చెందిన స్థలం-44'3". పై పరిహద్దుల పరిధిలో ఆర్‌సీసీ భవనంతో 168-4/9 చదరపు గజాలు లేదా 140-79 చదరపు మీటర్లు.	డిమాండ్ నోటీసు తేదీ: **20.06.2024** 10/06/2024 నాటికి **రూ.24,81,751.98/-** (ఇరవై నాలుగు లక్షల ఎనభై ఒక్కవేల ఏడు వందల యాభై ఒక్క రూపాయల తొంభై ఎనిమిది పైసలు మాత్రమే) + వర్తించబడు వడ్డీ మరియు ఇతర చార్జీలు

తేదీ: 21/09/2024
ప్రదేశం: గుంటూరు (ఆంధ్రప్రదేశ్)

సం/- (అధీకృత అధికారి)
యూనిటీ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్

ప్రజా సంక్షేమమే కూటమి ధ్యేయం

విశాలాంధ్ర-పొన్నూరు : పట్టణ 7వ వార్డు డీవీసీ కాలనీలో శుక్రవారం 'ఇది మంచి ప్రభుత్వం' కార్యక్రమం జరిగింది. కార్యక్రమంలో ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ పాల్గొని వంద రోజుల పాలనలో ప్రభుత్వం చేసిన అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. అనంతరం ఇంటింటికి వెళ్లి కరపత్రాలు పంపిణీ చేశారు. జనసేన నాయకుడు వడ్రాణం మార్కండేయులు, మున్సిపల్ కమిషనర్ రమేష్ బాబు, రెవెన్యూ సిబ్బంది, కూటమి శ్రేణులు పాల్గొన్నారు.

ఘనంగా గణేశుని నిమజ్జనం

విశాలాంధ్ర-తాడేపల్లి : వినాయక చవితి ఉత్సవాలలో భాగంగా తాడేపల్లి మహానాడు 1వ రోడ్డులో మారి బాయ్స్ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణేష్ నిమజ్జనం గురువారం రాత్రి వైభవంగా జరిగింది. ముందుగా లడ్డు వేలం పాట జరిగింది. అనంతరం ఊరేగింపు, నిమజ్జన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో మారి బాయ్స్ రాజేష్, మణికంఠ, వెంకట్ మణికంఠ, షేక్ శబని, తరుణ్, జగదీష్, కృష్ణ, ఆకాష్, దీపక్, శ్రీను జయవర్ధన్, నందు, సమీర్, ధనుష్, నాని తదితరులు పాల్గొన్నారు.

బడేపురంలో పౌష్టికాహార వారోత్సవాలు

విశాలాంధ్ర-తాడికొండ : తాడికొండ శివారు బడేపురం గ్రామం ఎంపీపీ పాఠశాల అంగన్‌వాడీ కేంద్రంలో శుక్రవారం పౌష్టికాహార వారోత్సవాలు ఘనంగా జరిగాయి. గర్భిణీ స్త్రీలకు పౌష్టికాహారంపై అంగన్‌వాడీ సూపర్‌వైజర్ నెమలికంటి శ్రీలత పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. ఆకుకూరలు, పాలు, కోడిగుడ్లు, పప్పు దినుసులు అధికంగా తీసుకోవడం వల్ల గర్భిణీ స్త్రీలలో రక్తహీనత గణనీయంగా తగ్గుతుందన్నారు. గర్భిణీలు ఆరోగ్యం పట్ల జాగ్రత్తలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ వర్కర్ ఆరుమళ్ళ లక్ష్మీ దేవమ్మ, ప్రధానోపాధ్యాయులు జమ్మిశెట్టి శ్రీనివాసరావు, సువర్ణభాయమ్మ, జ్యోతి, వాణి, దేవకుమారి పాల్గొన్నారు.

వంద రోజుల పాలనపై ప్రచారం

విశాలాంధ్ర-దాచేపల్లి: ప్రభుత్వం ఏర్పడి వంద రోజులు పూర్తిచేసుకున్న సందర్భంగా ఇది మంచి ప్రభుత్వం పేరుతో నేతలు, అధికారులు శుక్రవారం వివిధ కార్యక్రమాలు నిర్వహించారు. తహశీల్దార్ కుటుంబరావు గామాలపాడులో ఇంటింటికీ వెళ్లి కరపత్రాలు పంపిణీ చేశారు. ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను ప్రజలకు వివరించారు. అదేవిధంగా టీడీపీ నేతలు కూడా గ్రామాల్లో విస్తృత ప్రచారం చేశారు.

ఇరికేపల్లిలో కుక్కల స్వైర విహారం

విశాలాంధ్ర-దాచేపల్లి: నగర పంచాయతీ పరిధిలోని ఇరికేపల్లిలో శుక్రవారం కుక్కలు స్వైర విహారం చేశాయి. స్థానిక జంగాల కాలనీకి చెందిన తేజా అనే ఏడేళ్ల బాలుడు ఆడుకుంటున్న క్రమంలో అతనిపై కుక్క దాడి చేసింది. దాంతో కాళ్ళు, చేతులు, శరీరంపై తీవ్ర గాయాలయ్యాయి. కుటుంబ సభ్యులు అతన్ని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స చేయించారు.

సీఆర్‌డీఏ కార్యాలయంలో గ్రీవెన్స్ డే

విశాలాంధ్ర-తుళ్లూరు : స్థానిక సీఆర్‌డీఏ ప్రాంతీయ కార్యాలయంలో అదనపు కమిషనర్ జి.సూర్యసాయి ప్రవీణ్ చంద్ ఆధ్వర్యంలో శుక్రవారం గ్రీవెన్స్ డే జరిగింది. వివిధ విభాగాల అధికారుల సమక్షంలో జరిగిన గ్రీవెన్స్ డేలో వివిధ గ్రామాలకు చెందిన రైతులు, రైతు కూలీలు, అసైన్డ్ రైతులు పాల్గొని తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకొచ్చారు. అసైన్డ్ భూములకు కౌలు, సామాజిక జీవన భృతి తదితర సమస్యలను అదనపు కమిషనర్ వద్ద ఏకరువు పెట్టారు. సమస్యలను వెంటనే పరిష్కరిస్తామని అదనపు కమిషనర్ చెప్పారు. గ్రీవెన్స్ డేను ప్రతి శుక్రవారం తుళ్లూరులోని సీఆర్‌డీఏ ప్రాంతీయ కార్యాలయంలో నిర్వహించనున్నట్లు తెలిపారు.

మొక్కుబడిగా విజిలెన్స్ విచారణ: సీపీఐ

విశాలాంధ్ర-వినుకొండ: తెల్లరేషన్ కార్డు లబ్ధిదారులకు పౌరసరఫరాల శాఖ ఆధ్వర్యంలో పంపిణీ చేయాల్సిన రేషన్ బియ్యం ఇవ్వకుండా, నగదు ఇస్తూ అక్రమ వ్యాపారానికి పాల్పడుతున్నారని, ఈ విషయమై తాము తహశీల్దారుకు ఫిర్యాదు సమర్పించామని సీపీఐ ఏరియా కార్యదర్శి బూదాల శ్రీనివాసరావు తెలిపారు. అయితే తమ ఫిర్యాదు మేరకు విజిలెన్స్ అధికారులు విచారణకు వచ్చారని, రేషన్ షాపుల వద్ద మొక్కుబడిగా విచారణ జరిపి వెళ్లారని, ప్రజా సంఘాలనుకానీ, లబ్ధిదారులను కానీ విచారించలేదని ఆరోపించారు. పట్టణంలోని సీపీఐ కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక గత మూడు నెలలుగా ఎండీయూ వాహనాల ద్వారా రేషన్ సరఫరా నిలిచిపోయిందని, రేషన్ దుకాణాల వద్ద లబ్ధిదారులు ఇబ్బందులు పడుతున్నారని, రేషన్ షాపుల వద్ద ఎండియూ వాహన దారుని వేలిముద్రతో రేషన్ బియ్యం పంపిణీ చేస్తున్నట్లు లెక్కలు చూపుతూ బియ్యంకు బదులు డబ్బులు ఇస్తున్నారని, తద్వారా బియ్యం పెద్ద మొత్తంలో నిల్వ చేసి, అక్రమ వ్యాపారానికి పాల్పడుతున్నారని ఆరోపించారు. రాబోయే నెలలో ప్రతి లబ్ధిదారునికి బియ్యం ఇవ్వాలని లేనిపక్షంలో ప్రజల పక్షాన నిలబడి పోరాటం చేస్తామన్నారు. విజిలెన్స్, పౌరసరఫ రాలశాఖ అధికారులు నిష్పక్షపాతంగా విచారణ జరపాలని ఈ సందర్భంగా ఆయన డిమాండ్ చేశారు. సీపీఐ పట్టణ కార్యదర్శి ఉలవలపూడి రాము, సీపీఐ నాయకులు పిన్నెబోయిన వెంకటేశ్వర్లు, యోహాను, నాసరయ్య, కొప్పరపు మల్లికార్జునరావు తదితరులు పాల్గొన్నారు.

వరల్డ్ టాప్ 2 శాతం సైంటిస్ట్‌లలో విజ్ఞాన్స్ అధ్యాపకులకు చోటు

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : విజ్ఞాన్స్ యూనివర్సిటీకు చెందిన ఆరుగురు అధ్యాపకులు వరల్డ్ టాప్ 2 శాతం సైంటిస్ట్‌లలో చోటు సాధించారని విజ్ఞాన్స్ వర్సిటీ వైస్ చాన్స్‌లర్ ప్రొఫెసర్ పి.నాగభూషణ్ శుక్రవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమెరికాలోని కాలిఫోర్నియా ప్రాంతంలోని స్టాన్‌ఫోర్డ్ యూనివర్సిటీ నిర్వహించిన సర్వేలో విజ్ఞాన్స్ యూనివర్సిటీలోని డిపార్ట్‌మెంట్ ఆఫ్ బయోటెక్నాలజీకు చెందిన ప్రొఫెసర్ అంబటి రంగారావు, డాక్టర్ కె.చంద్రశేఖర్, మెకానికల్ డిపార్ట్‌మెంట్‌కు చెందిన ప్రొఫెసర్ కె.వెంకట రావ్, ఫార్మసీ డిపార్ట్‌మెంట్‌కు చెందిన డాక్టర్ రుద్రపాల్ మిథున్, అడ్వాన్స్‌డ్ సీఎస్ఈ విభాగానికి చెందిన డాక్టర్ జ్యోత్స్నాదేవి బోడపాటి, కెమికల్ విభాగానికి చెందిన ప్రొఫెసర్ టి.సుబ్బయ్యలు వరల్డ్ టాప్ 2 శాతం సైంటి స్ట్‌లలో నిలిచారని తెలిపారు. అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు పొందిన ఆరుగురు ప్రొఫెసర్‌లకు నగదు బహుమతులు అందించి విజ్ఞాన్స్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

ఉండవల్లిలో 'ఇది మంచి ప్రభుత్వం' ప్రారంభం

విశాలాంధ్ర-తాడేపల్లి : రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ప్రజలకు చేస్తున్న మంచి పనులు, సంక్షేమ పథకాలను ఇంటింటికి వెళ్లి వివరించేందుకు 'ఇది మంచి ప్రభుత్వం' కార్యక్రమం శుక్రవారం ఉండవల్లిలో తెలుగు యువత గుంటూరు పార్లమెంట్ ఉపాధ్యక్షులు జంగాల వెంకటేష్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికి వెళ్లి ఇది మంచి ప్రభుత్వం కరపత్రాలు పంపిణీ చేసి స్టిక్కర్లు అంటించారు. ఈ సందర్భంగా జంగాల వెంకటేష్ మాట్లాడుతూ మొదటి 100 రోజుల్లోనే ఇది మంచి ప్రభుత్వం అని ప్రజల చేత అనిపించుకుందని అన్నారు. ఈ కార్యక్రమంలో వీఆర్వో ప్రవళిక, వెల్ఫేర్ అసిస్టెంట్ శ్రీనివాసరావు, ఈవో శ్రీనివాసరావు, ఇంజనీరింగ్ అసిస్టెంట్ కృష్ణ పావని, మహిళా పోలీస్ శశికళ, అగ్రికల్చర్ అధికారి సంగీత, ఫిషర్ అనిల్ కుమార్, జనసేన పార్టీ గ్రామ అధ్యక్షులు సిగిరిశెట్టి రాజా రమేష్, గాదె వినయ్, సనక బుచ్చిబాబు, కునపురెడ్డి రమేష్, గాదే బసివి రెడ్డి, వంగా నరేంద్ర, భార్గవ్, కోటి, శివుడు, లాం నరేష్, సిగిరిశెట్టి లీలాకృష్ణ, బొబ్బ రామారావు, రాము తదితరులు పాల్గొన్నారు.

ఇది మంచి ప్రభుత్వం కరపత్రాల ఆవిష్కరణ

విశాలాంధ్ర-దుర్గి: కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో శుక్రవారం నుండి అక్టోబర్ 20వ తేది వరకు జరిపే ఇది మంచి ప్రభుత్వం స్టిక్కర్లు, కర పత్రాలను యంపిపి యేచూరి సునీత సాయిశంకర్ విడుదల చేశారు. శుక్రవారం ఎంపీడీఓ కార్యాలయంలో ఏర్పాటు చేసిన గ్రామపంచాయతీ సెక్రటరీల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. స్టిక్కర్లను, కరపత్రాలను వారికి అందజేశారు. కూటమి ప్రభుత్వం 100రోజులలో సాధించిన ప్రగతిని, విజయాలను ప్రచారం చేయటానికి మండల ప్రో గ్రాం షెడ్యూల్‌ను తయారు చేశారు. ఈనెల 24వ తేదీన ముటుకూరు గ్రామంలో జరిగే కార్యక్రమంలో ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి పాల్గొంటారన్నారు. అధికారులు కూటమి నాయకులను కలుపుకొని క్రియాశీలకంగా బాధ్యతాయుతంగా పనిచేయాలని సూచించారు. అనంతరం ప్రతి గ్రామంలో అధికారులు, కూటమి నాయకులు, కార్యకర్తలు ఇంటింటి ప్రచారం గావించారు.

పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి

విశాలాంధ్ర-నూజెండ్ల : ప్రతిఒక్కరూ ఆరోగ్యంగా జీవించాలంటే పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడంతో పాటు మంచి నిడనిచ్చే చెట్లను నాటాలని ఈవోపీఆర్డీ రవికుమార్ అన్నారు. మండలంలోని అన్ని గ్రామ పంచాయతీలలో శుక్రవారం స్వచ్ఛత హి సేవా కార్యక్రమాలు నిర్వహించారని, గ్రామాలలో మురుగు నీటి కాలువల శుభ్రత, ప్లాస్టిక్ వాడటం వలన జరిగే అనర్థాలపైన బహిరంగ మల మూత్ర విసర్జన వలన జరిగే అనర్ధాలపై అవగాహన కల్పించారని అన్నారు. స్వచ్ఛత హీ సేవ కార్యక్రమంలో భాగంగా మండల కేంద్రంలో గ్రామ సర్పంచ్ వీర్ల వెంకటస్వామి సహకారంతో చెట్లను నాటించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి మల్యాద్రి, షేక్ రబ్బాని, మల్లికార్జునరావు, స్వచ్ఛభారత్ మండల రిసోర్స్ కోఆర్డినేటర్ కంచర్ల సుబ్బరామయ్య, ఏఎన్ఎం ఆదిలక్ష్మి, ఎన్ఆర్ఈజీఎస్ టెక్నికల్ అసిస్టెంట్స్ భాస్కర్ రెడ్డి, సతీష్, ఫీల్డ్ అసిస్టెంట్ గురవారావు తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలను సందర్శించిన ఎమ్మెల్యే

విశాలాంధ్ర-గుంటూరు సిటీ: స్థానిక ఎస్‌కేబీఎం స్కూల్‌ను ఎమ్మెల్యే మాధవి శుక్రవారం సందర్శించారు. స్వచ్ఛ భారత మిషన్ కార్యక్ర మంలో భాగంగా స్కూల్ ఆవరణలో ఉపాధ్యాయులు, విద్యా ర్థులతో కలిసి మొక్కలు నాటారు. పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ ప్రతిజ్ఞ బూని పర్యావరణహితం కోసం మొక్కలు నాటాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. తొలుత స్కూల్ ఆవరణ, పాఠశాల గదులను పరిశీలించారు. పాఠశాల ప్రహరీ గోడ పీకల వాగుకు అనుకొని ఉండటం వల్ల, వాగు ప్రవాహానికి అది కూలిపోయినదని దీనివల్ల విద్యార్థులకు ప్రమాదం జరిగే అవకాశం ఉందని, వెంటనే నిర్మించడానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే ఆదేశించారు.

సీఎం రిలీఫ్ ఫండ్‌కు ఒక రోజు వేతనం

విశాలాంధ్ర-మంగళగిరి : ఆచార్య నాగార్జున విశ్వ విద్యాలయంలో పనిచేస్తున్న కాంట్రాక్టు నాన్ టీచింగ్ సిబ్బంది ఒకరోజు వేతనం సీఎం రిలీఫ్ ఫండ్‌కు ప్రకటించారు. ఈ మేరకు శుక్రవారం ఇన్‌చార్జ్ రిజిస్ట్రార్ ఆచార్య జి.సింహాచలంను కలిసి అంగీకార పత్రాన్ని ఆయనకు అందజేశారు. విజయవాడ వరద బాధితుల సహాయార్థం సీఎం రిలీఫ్ ఫండ్‌కు సెప్టెంబర్ నెల వేతనంలో మినహాయించుకోవాలని కోరారు. అసోసియే షన్ అధ్యక్షుడు కేవీ సుధీర్, కార్యదర్శి డి.శివరామకృష్ణ, అసోసియేషన్ సలహాదారులు కె.కనకరాజు, బి.అజయ్ బాబు తదితరులు ఉన్నారు.

విద్యుదాఘాతంతో బేకరీ షాపు దగ్ధం

విశాలాంధ్ర-విజయపురిసౌత్: విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో బేకరీ షాపు దగ్ధమైన సంఘటన మాచర్ల మండలం విజయపురిసౌత్‌లో శుక్రవారం చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే విజయ పురిసౌత్‌లోని సి టైపులో నివాసం ఉంటున్న పెద్దవరపు సైదులు స్థానిక అంబేద్కర్ సెంటర్‌లో స్వీట్ షాపు నిర్వహిస్తున్నాడు. శుక్రవారం ఉదయం 4 గంటలకు బేకరీ షాపుకు మంటలు వ్యాపించగా స్థానికులు షాపు యజమాని సైదులుకు సమాచారం అందించారు. అనంతరం ఫైర్ ఇంజన్‌కు ఫోన్ చేశారు. ఫైర్ ఇంజిన్ సంఘటనా స్థలానికి చేరుకుని మంటలను ఆర్పే ప్రయత్నం చేయగా అప్పటికే షాపు మొత్తం పూర్తిగా దగ్ధమైంది. షాపు లోని ఫ్రిడ్జ్, ఫర్నీచర్‌తో పాటు సరుకు మొత్తం తగులబడటంతో సుమారు రూ.5 లక్షల నష్టం వాటిల్లిందని షాపు యజమాని సైదులు తెలిపారు.
నోట్: ఈ వార్తను ప్రచురించగలరు.

తిరుమల లడ్డూ ప్రసాదం కల్తీ చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి

విశాలాంధ్ర-ప్రత్తిపాడు : గత వైసీపీ ప్రభుత్వంలో పరమ పవిత్రమైన తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి దివ్య లడ్డూ ప్రసాదాన్ని కల్తీ చేసిన మాజీ టీటీడీ చైర్మన్ వైవీ సుబ్బారెడ్డి, ఈవో ధర్మారెడ్డి, కరుణాకర్ రెడ్డి లాంటి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని బీజేపీ రాష్ట్ర నాయకులు, అర్చక జేఏసీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి జంధ్యాల వెంకట రామలింగేశ్వర శాస్త్రి డిమాండ్ చేశారు. శుక్రవారం ప్రత్తిపాడులో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా ఆరాధ్య దైవంగా కొలుచుకునే శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయ పవిత్రతను భంగపరచడమే కాకుండా, భక్తులు అత్యంత భక్తిశ్రద్ధలతో తీసుకునే లడ్డు ప్రసాదాన్ని నిషిద్ధ వస్తువులతో తయారు చేయడం సమంజసం కాదని అన్నారు. ఇంతకాలం ఇటువంటి లడ్డు ప్రసాదాన్ని స్వామివారికి నివేదన చేసినందుకు గాను తిరుమలలో సంప్రోక్షణ కార్యక్రమాలు కూడా నిర్వహించాలని ఆయన సూచించారు.

'ఇది మంచి ప్రభుత్వం'

విశాలాంధ్ర-గూడూరు: పెడన నియోజకవర్గం గూడూరు మండలం శుక్రవారం తరకటూరు గ్రామంలో "ఇది మంచి ప్రభుత్వం" ఈ 100 రోజుల్లో ప్రజలు మెచ్చిన 'ఇది మంచి ప్రభుత్వం' పోస్టర్‌ను పెడన నియోజవర్గ శాసనసభ్యులు కాగిత కృష్ణ ప్రసాద్ చేతుల మీదుగా విడుదల చేయడం జరిగింది. నిరుద్యోగ యువతకు అండగా నిలబడుతూ మెగా డీఎస్సీతో 16,437 ఉపాధ్యాయ పోస్టుల భర్తీని చేపట్టడం పింఛన్లు ఒకేసారి రూ.1000 పెంచి రూ.4 వేలు ఇవ్వడం ఒకటైతే మొదటి నెల ఒక్కొక్కరికీ రూ.7000లు చొప్పున ఒకేరోజు 65.18 లక్షల మందికి ఇంటింటికీ వెళ్ల రూ. 4,408 కోట్లు పంపిణీ చేయడం దేశంలోనే ఒక తిరుగులేని సంక్షేమ చరిత్ర. ప్రతి నెలా ఒకటో తారీఖునే ఉద్యోగులకు జీతాలు ఇస్తున్నారు. రూ.1674. 47 కోట్ల ధాన్యం కొనుగోలు బకాయిలను చెల్లించి అన్నదాతను ఆదుకున్నారు. స్థానిక సంస్థలకు రూ. 1452 కోట్లు ఇచ్చి పంచాయతీలకు ప్రాణం పోశారు. కార్యక్రమంలో మహాకూటమి నాయకులు, కార్యకర్తలు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

ఎల్ఐసి మ్యూచువల్ ఫండ్ నుంచి మాన్యుఫ్యాక్చరింగ్ ఫండ్ విడుదల

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): భారతదేశంలోని పురాతన ఫండ్ హౌస్‌లలో ఒకటైన ఎల్ఐసి మ్యూచువల్ ఫండ్, తయారీ థీమ్‌ను అనుసరించి ఓపెన్-ఎండ్ ఈక్విటీ స్కీమ్ అయిన ఎల్ఐసి ఎంఎఫ్ మాన్యుఫ్యాక్చరింగ్ ఫండ్‌ను విడుదల చేసింది. స్కీమ్ యొక్క ఎన్ఎఫ్ ఓ ఈ నెల 20 నుండి సబ్‌స్క్రిప్షన్ కోసం తెరవబడింది. అక్టోబర్ 4వ తేదీ వరకు తెరిచి ఉంటుంది. స్కీమ్ కింద ఉన్న యూనిట్లు అక్టోబర్ 11న కేటాయించబడతాయి. యోగేష్ పాటిల్, మహేష్ బింద్రే నిర్వహించ చనున్నారు. నిఫ్టీ ఇండియా మాన్యుఫ్యాక్చ రింగ్ ఇండెక్స్ (టోటల్ రిటర్న్స్ ఇండెక్స్) కి బెంచ్ మార్క్ చేయబడుతుంది.

డబ్ల్యుఎఫ్-సి510 ట్రూలీ వైర్‌లెస్ ఇయర్‌బడ్స్‌ను విడుదల చేసిన సోనీ ఇండియా

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): కాంపాక్ట్ డిజైన్‌లో సోనీ యొక్క ప్రఖ్యాత నాణ్యమైన ధ్వనిని అందిస్తూ, డబ్ల్యుఎఫ్-సి510 ట్రూలీ వైర్‌లెస్ ఇయర్ బడ్‌లను సోనీ ఇండియా విడుదల చేసింది. ఈ ఇయర్ బడ్‌లు సరసమైన ధరలో మెరుగైన ఫీచర్‌లతో పాటు శక్తివంతమైన బ్యాటరీ జీవితాన్ని, సౌకర్యవంతమైన డిజైన్‌ను కలిగి, నీలం, పసుపు, నలుపు, తెలుపు రంగుల్లో లభిస్తాయి. ప్రత్యేక లాంచ్ ఆఫర్‌గా, సోనీ రూ. 1,000ల అదనపు క్యాష్‌బ్యాక్ ఆఫర్‌ను అంది స్తోంది. అక్టోబర్ 31 వరకు ఆన్‌లైన్, ఆఫ్‌లైన్ ఛానెల్ లలో ఎంపిక చేసిన క్రెడిట్ కార్డ్‌ల ద్వారా డబ్ల్యుఎఫ్-సి510 ఇయర్‌బడ్‌లపై రూ.3,990 ధరలో దీనిని పొందవచ్చు.

21న శ్రీ శ్రీ సోదరీమణుల గాత్ర సంగీత కచేరి

విశాలాంధ్ర విజయవాడ కల్చరల్ : శ్రీ సుబ్రహ్మణ్య మహతి సంగీత సమితి నెలవారి కార్యక్రమాలలో భాగంగా స్టార్ హాస్పిటల్స్, శ్రీ శివరామకృష్ణ క్షేత్రం వారి సౌజన్యంతో ఈనెల 21వ తేదీ శనివారం సాయంత్రం శివరామకృష్ణ క్షేత్రం (రామకోటి)లో శ్రీ శ్రీ సోదరీమణుల గాత్ర సంగీత కచేరి జరుగుతుందని సంస్థ ప్రధాన కార్యదర్శి సివి రావు తెలిపారు. వయోలిన్ తో సంపత్ కుమార్, మృదంగంతో లక్ష్మీ అజయ్ లు సహకరిస్తున్నట్లు తెలిపారు.

వసతి గృహాల్లో కనీస వసతులు కల్పించాలి

ఏం. సాయికుమార్

విశాలాంధ్ర-మచిలీపట్నంటౌన్ : సాంఘిక సంక్షేమ వసతి గృహాల్లో సౌకర్యాలు మృగ్యమని ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర కోశాధికారి ఎన్ సాయికుమార్ అన్నారు. శుక్రవారం సాంఘిక సంక్షేమ శాఖ వసతి గృహాలను పరిశీలించిన అనం తరం ఆయన మాట్లా డుతూ కృష్ణ విశ్వ విద్యాలయం పరిధిలో వసతి గ్రహాలు లేకపోవడం వల్ల యూనివర్సిటీ విద్యార్థిని విద్యార్థులు సాంఘిక సంక్షేమ శాఖ వసతి గ్రహాల్లో తలదాచుకునే పరిస్థితి వస్తుందని, అక్కడ సౌకర్యాల లేమి వల్ల అనారోగ్యం పాలు కావడం జరుగుతుందన్నారు. యూనివర్సిటీ అధికారులు స్పందించి వసతి గృహాలు నిర్మించాలని, పెండింగ్‌లో ఉన్న మెస్, కాస్మెటిక్ బిల్లులను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. కృష్ణా జిల్లా కన్వీనర్ సాదిక్ బాబు మాట్లాడుతూ కృష్ణాజిల్లా వ్యాప్తంగా విద్యార్థినిలు పడుకోవ డానికి సరిపడా గదులు లేకపో వడం, మరుగుదొడ్లు లేకపోవడం, వసతి గ్రహాలు శిథిలావస్థలో ఉండటం, గత నాలుగు సంవత్సరా లుగా ఎటువంటి మరమ్మతులకు నోచుకోక పోవడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ కృష్ణా జిల్లా నాయకులు కరీముల్లా, చత్రపతి, కార్తీక్, సంతోష్, జస్వంత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

వరద బాధితులకు నిత్యవసరాల వితరణ

విశాలాంధ్ర-విజయవాడ లబ్బీపేట: నగరంలో వరదల వలన నిరాశ్రయులైన బాధితులకు అండగా నిలిచేందుకు ఫెడరేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ కేటరింగ్ అసోసియేషన్, తెలంగాణ కేటరర్ అసోసియేషన్ ,అల్ ఇండియా కేటరర్ అసోసియేషన్ ముందుకు వచ్చారు. పాయకపురం కండ్రిక లగడపాటి కమ్యూనిటీ హాల్ నందు సుమారు 1000 కుటుంబాలకు నెల రోజులకు సరిపడే నిత్యవసర సరుకుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. అసోసియే షన్ అధ్యక్షులు వరదరాజులు, ఉపాధ్య క్షులు సుధ యలమంచిలి తిలక్ అన్ని జిల్లాల అధ్యక్షులు కలిసి బాధితులకు నిత్యావసర సరుకుల కిట్లను అందజే శారు. అకాల కారణంగా సంభవించిన వరదలు ఎంతోమంది జీవితాన్ని చిన్నాభిన్నం చేశాయన్నారు. మానవత, సేవ దృక్పథంతో తమ అసోసియేషన్ తరపున బాధితులకు అండగా నిలిచేందుకు సుమారు 1000 కుటుంబాలకు నెల రోజులకు సరిపడే నిత్యవసర సరు కుల అందించామన్నారు. తాము చేసే సేవా కార్యక్రమంలో తమ కస్టమర్లు సైతం స్వచ్ఛందంగా ముందుకు వచ్చారని చెప్పారు. వరద వలన నష్ట పోయిన బాధితులను ఆదుకు నేందుకు స్వచ్ఛంద సంస్థలు ముందుకు రావాలని పిలుపు నిచ్చారు. అసోసియేషన్ సభ్యులు జాస్తీ ఉమా మహేశ్వరరావు, నాగేశ్వరరావు పాల్గొన్నారు.

గ్రామాల అభివృద్ధిలో రాజకీయాలకు తావులేదు : ఎమ్మెల్యే

విశాలాంధ్ర ఏ కొండూరు : గ్రామాలను అభివృద్ధి చేసుకోవడంలో రాజకీయాలకు తావు లేదని రాజకీయాలకు అతీతంగా ప్రతి ఒక్కరూ గ్రామాల అభి వృద్ధి ధ్యేయంగా కృషి చేయాలని తిరు వూరు నియోజకవర్గ ఎమ్మెల్యే కొలిక పూడి శ్రీనివాసరావు అన్నారు. శుక్ర వారం ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ఏర్పడి వంద రోజులు పూర్తి చేసుకున్న సందర్భంగా మాధవరం గ్రామంలో ఇంటి ఇంటికి తిరిగి ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా సంక్షేమ పథకాల ను కరపత్రాలను అందజేస్తూ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు ఈ సందర్భంగా ఆయన గ్రామంలో సచివాలయం వద్ద ఏర్పాటుచేసిన ప్రజలతో ముఖాముఖి కార్యక్రమంలో ప్రజల నుండి సమస్యలు అడిగి తెలుసుకున్నారు కూటమి ప్రభుత్వం పంచాయతీరాజ్ వ్యవస్థను బలోపేతం చేసిందని వరద ముంపుకి గురైన గ్రామాలకు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ తన సొంత నిధులను గ్రామానికి లక్ష రూపాయలు చొప్పున 400 గ్రామాలకు అందజేశారని చెప్పారు ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గద్దే కృష్ణారెడ్డి మాధవరం గ్రామ పార్టీ అధ్యక్షులు చిట్టిబాబు టిడిపి నాయకులు గోపిరాజు ఎంపీడీవో శ్రీకృష్ణ పరమాత్మ లతో పాటు వివిధ శాఖలకు చెందిన అధికారులకు టిడిపి నాయకులు పాల్గొన్నారు.

రోగుల ఇబ్బందులపై వినతి

విశాలాంధ్ర-మచిలీపట్నం : మచిలీపట్నం సర్వజన ఆస్పత్రిలో వివిధ సమస్యల పరిష్కారం కోసం డిప్యూటీ సూపరిం టెండెంట్‌కు, బీ.సీ సంక్షేమ సంఘం కృష్ణా జిల్లా అధ్యక్షులు శేకుబోయిన సుబ్రమణ్యం శుక్రవారం వినతి పత్రం సమర్పించారు. సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ జిల్లా ఆస్పత్రి లో గతంలో దంత వైద్యులు దంతములను తీసివేసి మరల కొత్త దంతములను అమర్చే వారని తెలిపారు. సర్వజన ఆస్పత్రిగా మారినప్పటి నుంచి కొత్త దంతములు అమరిక లేక రోగులు మిక్కిలి ఖర్చుతో కూడుకున్న వైద్యం అవడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. గైనిక్ వార్డులో ఏ.సీలు,ఫ్యాన్లు వాడకంలో లేకపోవడం చాలా బాధాకరమన్నారు. అంతేకాకు ండా శానిటేషన్ వర్కర్లు,సెక్యూరిటీ గార్డులు పేద రోగుల ను డిమాండ్ చేసి మరి సొమ్మును దండుకోవడం ఎంతో విచారకరమన్నారు. పైన తెలిపిన సమస్యల పరిష్కారం కోసం ఆసుపత్రి సూపరింటెండెంట్‌కు వినతిపత్రం సమర్పించగా ఆయన సానుకూలంగా స్పందించారని సుబ్రమణ్యం తెలియజేశారు.

శిశువుకు పౌష్టికాహారం ఇవ్వాలి

విశాలాంధ్ర-పమిడిముక్కల: గర్భిణీ స్త్రీలు శిశువు ఆరోగ్యంగా ఉండాలంటే పౌష్టికాహారం ఆహారం తీసుకోవడం శరీరకంగా కొన్ని వ్యాయామాలు చేయాలని ఐసిడిఎస్ సూపర్వైజర్ బి.ఉషా అన్నారు.శుక్రవారం పెనుమత్స అంగన్వాడీ కేంద్రం లో పౌష్టికాహార మాసోత్సావాలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బాలింతలు గర్భిణులు బాలామృతం తీసుకోవాలని తెలిపారు.స్థానిక పాఠశాల విద్యార్థులతో గర్భిణీ స్త్రీలకు చిన్ని చిన్ని వ్యాయామాలు చూపించారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ డి.అచ్చుమాంబ అంగన్వాడీ కార్యకర్తలు తల్లులు గర్భిణీ స్త్రీలు పాల్గొన్నారు.

కౌలు కార్డు పంపిణీ పై నిర్ణయం హర్షణీయం

విశాలాంధ్ర- కూచిపూడి: కౌలు రైతులకు కౌలు కార్డు జారీకి రైతు సంతకం నిబంధనలు తొలగించాలని రాష్ట్ర మంత్రివర్గం చేసిన నిర్ణయాన్ని కౌలు రైతు సంఘం కృష్ణాజిల్లా సహాయ కార్యదర్శి శీలం నారా యణరావు హర్షం ప్రకటించారు. మొవ్వ మండలంలోని కూచిపూడిలో శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూగత ఐదు సంవత్సరాల నుండి ఎంతోమందికౌలు రైతులు కౌలు కార్డు లేకుండా వ్యవసాయం చేస్తున్నారు. 2019 పంట సాగుహక్కు పత్ర చట్టాన్ని సవరించి, నూతన చట్టం యొక్క విధివిధానాలను రూపొందించాలని ఈ కృషిలో కౌలు రైతు సంఘాలు, రైతు సంఘాలు, వ్యవసాయ రంగ నిపుణులతో ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు.

అన్న క్యాంటీన్‌లో ప్రజలకు ఇబ్బంది లేకుండా చూడండి

విశాలాంధ్ర-విజయవాడ కార్పొరేషన్ : నగరంలో నిర్వహిస్తోన్న అన్న క్యాంటీన్లలో ప్రజలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా చూడాలని నగర పాలక సంస్థ కమిషనర్ హెచ్ఎం.ధ్యానచంద్ర ఆదేశించారు. నగరపాలక సంస్థ ప్రధాన కార్యాలయంలోని కమాండ్ కంట్రోల్ రూమ్‌లో కమిషనర్ శుక్రవారం అన్న క్యాంటీన్ల నిర్వహణపై అధికారులతో సమీక్షించారు. నగరంలో ఉన్న 11 అన్న క్యాంటీన్లకు ప్రతి ఒక్క క్యాంటీన్‌కి ఒక స్పెషల్ ఆఫీసర్‌గా ఉన్న ఆఫీసర్లతో ఈ సమావేశంలో పాల్గొన్నారు. ప్రతి అన్న క్యాంటీన్‌లో ఆహారంలో నాణ్యత, పారిశుధ్య నిర్వహణ, త్రాగునీటి సరఫరా, ఫుడ్ టోకెన్ల వివరాలు, మరుగుదొడ్ల నిర్వహణ అంశాలపై సమీక్షించారు. ప్రతి అన్న క్యాంటీన్‌లో స్పెషల్ ఆఫీసర్ గమనించిన సమస్యలపై వెంటనే చర్యలు తీసుకునేలా ప్రణాళికను సిద్ధం చేసి తక్షణం ఆయా సమస్యను పరిష్కరించేలా ఈ సమావేశంలో నిర్ణయించారు. అన్న క్యాంటీన్లలో ఏ సమస్య వచ్చినా వెంటనే 15 నిమిషాల్లో ఆ సమస్యను పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.

క్షీరబంధు పథకం కింద రూ.50 వేల చెక్కుపంపిణీ

విశాలాంధ్ర - ఘంటసాల : పాలఉత్పత్తి దారులకు కృష్ణా మిల్క్ యూని యన్ అండగా ఉంటుందని పాల ఉత్పత్తిదారుల పరస్పర సహాయక సహకార సంఘం అధ్యక్షులు గొర్రెపాటి సురేష్ అన్నారు. స్థానిక పాలకేంద్రంలో పాలు పోస్తున్న దిండిగల శ్రీనివాసరావు ఇటీవల మృతి చెందారు. దీంతో కృష్ణామిల్క్ యూని యన్ చైర్మన్ ప్రవేశ పెట్టిన క్షీర బంధు పథకం ద్వారా మృతుని భార్యకు రూ.50 వేల ఆర్థిక సాయాన్ని పాలక వర్గ సభ్యులు వేమూరి సాయివెంకటరమణ, మాజీ అధ్యక్షులు గొర్రెపాటి వెంకట నరసింహారావు చేతుల మీదుగా గురువారం పంపిణీ చేశారు. పామర్రుపాలశీతల కేంద్రం మేనేజర్ దమోదర కృష్ణగోపీనాథ్, సంఘ మాజీ పీఏసీఎస్ అధ్యక్షులు బండి పరాత్పరరావు, పాల్గొన్నారు.

ఏఐ శక్తితో సామ్‌సంగ్ ఇండియా బిగ్ టీవీ ఫెస్టివల్

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): ఈ పండుగ సీజన్‌ను తమ 'బిగ్ టీవీ ఫెస్టివల్' ప్రమోషన్‌తో మరింత ఆనందదాయకంగా మార్చడానికి సామ్‌సంగ్ సిద్ధంగా ఉంది. నియో క్యూఎల్ఈడి 8కె, నియో క్యూఎల్ఈడి 4కె, ఓఎల్ఈడి, క్రిస్టల్ 4కె యుహెచ్ డి టీవీల వంటి ప్రీమియం ఏఐ ఆధారిత పెద్ద స్క్రీన్ టెలివిజన్‌లపై సాటిలేని డీల్‌లను అందిస్తూ, పరిమిత వ్యవధి ఆఫర్‌లను ఈ నెల 14 నుండి నవంబర్ 10 వరకు అందుబాటులోకి తీసుకువచ్చింది. ఇందులో భాగంగా, ఉత్తేజకరమైన ఉచితాలు, క్యాష్‌బ్యాక్‌ను అందిస్తాయి. వీటితో పాటుగా మూడు సంవత్సరాల వారంటీ, ప్రత్యేక ఈఎంఐ ఆఫర్‌లను సైతం అందిస్తుంది.

సుపరిపాలన అంటే చంద్రబాబు పాలన

విశాలాంధ్ర-గన్నవరం : కూటమి ప్రభుత్వం అధికారం లోకి వచ్చిన వంద రోజుల పాలనలో సీఎం చంద్రబాబు రాష్ట్రాభివృద్ధితో పాటు ప్రజల కోసం ఎన్నో చరిత్రాత్మక నిర్ణయాలు తీసుకున్నారని గన్నవరం నియోజకవర్గ ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు అన్నారు. శుక్రవారం గన్నవరం మండలం పామర్తి నగర్, అల్లా పురం గ్రామాల్లో "ఇది మంచి ప్రభుత్వం" కార్యక్రమం నిర్వహించారు . కార్యక్రమం సందర్భంగా పామర్తి నగర్ లో ఏర్పాటు చేసిన గ్రామ సభ లో ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు మాట్లాడుతూ సుపరిపాలన అంటే మంచి పరిపాలన అని అది కూటమి ప్రభుత్వం రాష్ట్ర ప్రజలకు అందిస్తుందని అన్నారు. దీనికి నిదర్శనమే ఒకటవ తారీకున ప్రభుత్వ ఉద్యోగులకు జీతాలు, ఒకటో తారీకునే వృద్దులకు, వికలాంగులకు పింఛన్లు అందించడం అన్నారు . రాష్ట్ర బడ్జెట్ ను ఐదు రెట్లు పెంచిన ఏకైక ముఖ్యమంత్రి చంద్రబాబు అని పేర్కొన్నారు .చంద్రబాబు కన్నా మంచి అడ్మినిస్ట్రేటర్ రాష్ట్ర ప్రజలకి దొరకరనీ స్పష్టం చేశారు. కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షులు జాస్తి వెంకటేశ్వరరావు , తహసీల్దార్ శివయ్య, యండిఓ సత్యకుమార్, జనసేన నేత లక్ష్మణ రావు, బీజేపీ నాయకులు అన్నపురెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, నీటి సంఘాల సమైక్య రాష్ట్ర అధ్యక్షులు ఆళ్ల గోపాల కృష్ణ, చిమట రవి వర్మ , గుజ్జర్లపూడి బాబూరావు, నరేంద్ర. గొంది శివయ్య గొంది రాజా జూపల్లి సురేష్ గ్రామ సర్పంచి బడుగు బలమ్మ, ఈ ఓ సత్య ప్రసాద్ నాయకులు కార్యకర్తలు అధికారులు కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

మంచి ప్రభుత్వం అనిపించుకున్న కూటమి ప్రభుత్వం

విశాలాంధ్ర-అవనిగడ్డ : ప్రజలకు స్వేచ్ఛాయుత పాలన అందిస్తూ తమ ప్రభుత్వ ప్రజలచే ఇది మంచి ప్రభుత్వం అని ప్రశంసలు అందుకుంటుందని శాసనసభ్యులు మండలి బుద్ధప్రసాద్ అన్నారు. రాష్ట్రంలో టిడిపి, జనసేన, బిజెపి ప్రభుత్వం అధికారంలోనికి వచ్చి 100 రోజులు పూర్తి అయిన సందర్భంగా అవనిగడ్డ పంచాయితీ కార్యాలయంలో ఇది మంచి ప్రభుత్వం గ్రామ సభ శుక్రవారం డ్వామా పిడి సూర్యనారాయణ అధ్యక్షతన నిర్వహించగా ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా మండలి బుద్ధప్రసాద్ పాల్గొని మాట్లాడారు. తమ ప్రభుత్వంలో మోగా డిఎస్సి ద్వారా నిరుద్యోగ యువ తకు 16,437 ఉద్యోగ్యాలు, పించన్ ఒకే సారి 4 వేలు పెంచడం, ప్రభుత్వ ఉద్యోగులు, ఉద్యోగులకు 1 వ తేదిన జీతాలు ఇవ్వడం, 1674.47 కోట్ల బకాయిలు చెల్లింపు, అన్నా క్యాంటిన్‌ల పునఃప్రారంభం, ల్యాండ్ టైటలింగ్ యాక్ట్ రద్దు, బుడమేరు ముంపు భారీన పడిన విజయవాడ ప్రజలకు చంద్రబాబు స్వయంగా అందించిన సహాయక చర్యలు, తమ ప్రభుత్వం 100 రోజు లలో ప్రజలకు చేసిన సేవలని చెప్పారు. కార్యక్రమంలో సర్పంచ్ గొరుముచ్చు ఉమా, ఎం.పి.పి తుంగల సుమతీ, ఉపసర్పంచ్ కోడూరు సత్యనారాయణ, పాల్గొన్నారు.

తడి-పొడి చెత్త పై అవగాహన

విశాలాంధ్ర - పెడన: పట్టణంలో 7 వ వార్డ్ లో స్వచ్ఛత హీసేవ కార్యక్రమంలో భాగంగా తడి చెత్త పొడి చెత్త పై అవగాహన కార్యక్రమం నిర్వహించినట్లు మున్సిపల్ కమిషనర్ మన్నెం గోపాలరావు పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మున్సిపల్ చైర్పర్సన్ కటకం నాగకుమారి పాల్గొన్నారు .ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ తడి చెత్త పొడి చెత్త పై అవగాహన కార్యక్రమం నిర్వహించి పరిసరాల పరిశుభ్రత పై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ కటకం ప్రసాద్, 7 వ వార్డ్ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ తమ్మ భీమయ్య పురపాలక శాఖ సిబ్బంది, మెప్మా సిబ్బంది, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

విద్యుత్ షాక్‌తో వ్యక్తి మృతి

విశాలాంధ్ర- అవనిగడ్డ : విద్యుత్ వైర్ తెగిపడి వ్యక్తి మృతి చెందిన ఘటన అవని గడ్డలో చోటు చేసుకుంది. అవనిగడ్డ 9వ వార్డుకు చెందిన చందన ప్రభాకర్‌రావు శుక్రవారం వేకువ జామున బహిర్భూమికి నాగాయలంక వెళ్ళే పంట కాలువకు వెళ్ళే తరుణంలో పంట కాలువ సమీపంలో విద్యుత్ వైరు తెగి ప్రభాకర్ రావు మీద పడటంతో అక్కడిక్కడే మృతిచెందాడు. స్థానికులు విద్యుత్ కార్యాలయానికి సమాచారం ఇవ్వడంతో వెంటనే విద్యుత్ సరఫరా నిలిపివేశారు. మృతి చెందిన ప్రభాకర్ రావుకు భార్య, ఇరువురు కుమార్తెలుకాగా, కుమార్తెలుఇరువురికి వివాహాలు అయ్యాయి. ఈ ఘటనకు వంద మీటర్ల వ్యవధిలో గత రెండు సంవ త్సరాల కాలంలో రెండు సంఘటనలు జరిగాయి. ఒకసారి ఒక పాడిగెదె, రెండవ సారి ఒక నిండునూడి గెదె, మరోపాడిగెదె విద్యుత్ వైరు తెగి పడటంతో మృత్యువాత పడ్డాయి. మూడవ సంఘటనలో వ్యక్తి మృతి చెందటంతో ఆప్రాంత ప్రజలు భయాందోళనకు గురైయ్యారు.

వరద బాధిత విద్యార్థులకు నోట్ పుస్తకాలు పంపిణీ

విశాలాంధ్ర-విజయవాడ: విజయవాడ రూరల్ మండలంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల జక్కంపూడి నందు బుడమేరు వరద ముప్పుకు గురైన విద్యార్థులకు ఇదే పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయురాలు డి. సునీత తాతయ్య జ్ఞాపకార్థము రూ.20,000/ విలువ చేసే నోటు పుస్తకాలను, ఏపీటీఎఫ్ ఉపాధ్యాయులు ఏపీటీఎఫ్ ఉపాధ్యాయ నాయకులు 110 మందికి నోటు పుస్తకాలను మండల విద్యాశాఖ అధికారి-1 ద్వారా పంపిణీ చేశారు. వీరందరికీ పాఠశాల ప్రధాన ఉపాధ్యాయుడు తరపున షేక్ యూసుఫ్ ధన్యవాదాలు తెలిపారు.

వరద బాధితులకు ఏపీ నిరుద్యోగ జేఏసీ దుస్తులు, నిత్యావసరాలు పంపిణీ

మచిలీపట్నం దగ్గరలోని పులిగడ్డ ప్రాంతంలో వరదలకు తీవ్రంగా ఇల్లు, వంట సామాలు, పుస్తకాలు పుస్తకాలతో సైతం సమస్తం కొట్టుకు వెళ్లిపోయిన ఒక వీడియోను గమనించిన ఏపీ నిరుద్యోగ జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు సమయం హేమంత్ కుమార్ తన బృందంతో పర్యటించి నష్టపోయిన వారికి వారికి బట్టలు ,చెప్పులు, బియ్యం, ఆడవారికి శానిటరీ నాప్కిన్స్ అందజేశారు. నిరుద్యోగులుగా ఆదాయం లేనప్పటికీ తమ కుటుంబ సభ్యుల సహాయంతో వాడుకుంటున్న బట్టలు ,బూట్లు, చెప్పులు, దుప్పట్లుతో సైతం దానం ఇచ్చినప్పుడు, ఆదాయం ఉన్న మిగతా వారు కూడా ముందుకు వచ్చి సహాయం చేయాలని సూచించారు. నష్టపోయిన కుటుంబాలకు కేంద్రం ప్రత్యేక నిధిని విడుదల చేయాలని కోరారు. హేమంత్‌తో పాటు శివ, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

అండర్-14క్రికెట్ జట్టు సెలక్టర్‌గా భీమారావు

విశాలాంధ్ర-విజయవాడ: నగరంలోని వీపీఎస్ పబ్లిక్ స్కూల్‌లో క్రికెట్ కోచ్‌గా పనిచేస్తున్న దేశమాల భీమరావు (బాలు) గుంటూరు జిల్లా అండర్ -14 బాలుర క్రికెట్ జట్టు ఎంపిక కమిటీకి సెలె క్టర్‌గా నియ మితులయ్యారు. పటమట చెక్ పోస్ట్ సమీపంలో నివా సం ఉంటున్న భీమారావు గతంలో వివిధ అంతర్ విశ్వవిద్యాల యాల పోటీలలో క్రీడాకారునిగా పాల్గొని కెప్టెన్‌గా చేసి ఎన్నో మ్యాచ్‌లు గెలవడానికి కారకుడయ్యారు. చదువుకోలేని పేద పిల్లలకు తన వంతు సహాయం చేస్తున్నాడు.

CHANGE OF NAME

I, **JAVVAJI ANITHA KUMARI** (Old Name) W/o. Meda Suresh, R/o. D.No. 4-60, Mitta Gudem, Dundiralapadu, Gampalagudem (M), Krishna Dist., A.P. I have changed my name as **MEDA ANITHA** (New Name). Here after my name is known as **MEDA ANITHA.**

దస్తావేజులు పోయినవి

విజయవాడ, గురునానక్ కాలనీ, CTO కాలనీలో నివాసితులైన **పొట్లూరి కిషోర్** అనే నేను **పొట్లూరి మధుసూధనరావు**, S/o నాగేశ్వరరావు & **పొట్లూరి స్వర్ణ కుమారి** W/o నాగేశ్వరరావు గార్లకు చెందిన దస్తావేజులను జిరాక్స్ నిమిత్తమై NTR సర్కిల్ వైపు తీసుకువెళ్ళుచుండగా దారి మధ్యలో దస్తావేజు నెం. **2805/1987, 1814 /1987, 989/1986, 998/1986** పోయినవి. కావున ఎవరికైనా దొరికిన యెడల క్రింది ఫోన్ నెంబరుకు తెలియజేయగలరు.

98481 27505

విస్సన్నపేటలో 'మంచి ప్రభుత్వం' కార్యక్రమం

విశాలాంధ్ర-విస్సన్నపేట టౌన్: విస్సన్నపేటలో రాష్ట్ర ప్రభుత్వం పిలుపు మేరకు అధికారులు, మహాకూటమి నాయకులు మంచి ప్రభుత్వం కార్యక్రమం చేపట్టారు. దీనిలో భాగంగా గ్రామంలోని సచివాలయాల వద్ద ప్రదర్శన చేస్తూ, గత వంద రోజుల అభివృద్ధికి సంబంధించిన కార్యక్రమాలతో కూడిన కరపత్రాలు పంచారు. కార్యక్రమంలో పలుశాఖల అధికారులు, టీడీపీ, బీజేపీ, జనసేన నాయకులు పాల్గొన్నారు.

శ్రీ తిరుపతమ్మ అమ్మవారి దేవస్థానము

పెనుగంచిప్రోలు, యన్.టి.ఆర్.జిల్లా

Computer No.50045/2024, **Dt.19.09.2024**

షార్ట్ టెండర్ - కం- బహిరంగ వేలము ప్రకటన

(హెచ్చుపాట మొత్తంపై GST అదనము)

1. దేవస్థానము ప్రాంగణములో గల సులభా కాంప్లెక్స్ నిర్వహణా లైసెన్సు హక్కు **ది.01.12.2024 నుండి ది.30.11.2025 వరకు (1 సంవత్సరం) ధరావత్తు రూ. 50,000/-.** 2) దేవస్థానము నందు నిరుపయోగముగా స్క్రాప్ ఐటములు పాత ఇనుము/కలప ఇత్తడి/రాగి/విద్యుత్ పరికరములు/పైపులు మరియు ఇతర ఐటములు ఉన్నవి ఉన్నట్లుగా ముందస్తుగా చూసుకొని పాటలో పాల్గొనవలెను. (ఐటము ఒక్కింటికి **ధరావత్తు రూ.5,000/-**ల చొప్పున)

షరతులు:

పై 1వ ఐటమునకు టెండర్ షెడ్యూల్స్ జారీ **తేది.21.09.2024 నుండి ది.26.09.2024** వరకు, టెండర్ దాఖలు **తేది.27.09.2024 ఉదయం గం.11.00** వరకు. **అదే రోజు ఉ.గం 11.00 ల** తరువాత నిర్వహించు బహిరంగ వేలములు ముగిసిన తదుపరి హాజరైన టెండర్ దారుల సమక్షంలో టెండర్ బాక్సు తెరువబడును. మిగిలిన వివరములు దేవస్థాన కార్యాలయ పనివేళలలో సంప్రదించగలరు.

శ్రీ అమ్మవారి సేవలో

జి.వి.డి.యన్ లీలా కుమార్

డిప్యూటీ కమీషనర్ మరియు కార్యనిర్వహణాధికారి

ప్రకటన

నా క్లయింట్ అయిన **రెడ్డి మేఘన నల్లమలపు,** తండ్రి **గోపాలరెడ్డి,** నివాసం : యు.ఎస్.ఏ. ప్రస్తుతం ప్లాట్ నెం.7, రోడ్ నెం. 8, భారతీనగర్, విజయవాడ కాపురస్తులు నుండి సంజాయిషీ పొంది తెలియజేయునది ఏమనగా...

నా క్లయింట్ వీరి అమ్మగారు అయిన **వై.శాంతి** మరియు వారి అమ్మగారు అయిన **వై.భారతీదేవి** గారి వీరికి సంబంధించిన రెండు స్థలాలను నా క్లయింట్‌కి డి. **17-09-2024**వ తేదీన దఖలు పరిచినారు. సదరు స్థలాలకు సంబంధించిన లింకు డాక్యుమెంట్లు ఒరిజినల్స్ జిరాక్స్ నిమిత్తం డి. **17-09-2024**వ తేదీన పటమట సబ్ రిజిస్ట్రారు వారి ఆఫీసు నుండి షుమారు సాయంత్రం 6 గంటల సమయంలో సిద్ధార్థ ఆర్ట్స్ & సైన్స్ కాలేజి సెంటరునకు వెళ్లుచుండగా మార్గమధ్యంలో పోయినవి. సదరు డాక్యుమెంట్లు కవరు ఎవరికైనను దొరికినచో ఈ క్రింది అడ్రసునకు తెలియజేయుగోరుచున్నామని ఇందుమూలముగా యావన్మందికి తెలియజేయుచున్నాము. దస్తావేజు వివరములు **(1) సేల్ డీడ్ నెం. 4486/1989 (2) సేల్ డీడ్ నెం. 4471/1789 ఒరిజినల్స్.**

V.UDAYA BHANU, B.L, J.D.C.
Advocate & Notary
D.No. 40-9-54, Kala Nagar,
Vijayawada- 520 010.

విజయవాడ : తేది : 20-09-2024

సాక్షి టీవీ రిపోర్టర్ మహేష్ ఆత్మహత్య

విశాలాంధ్ర - గుడివాడ : వ్యక్తిగత కారణాలతో పాటిమీద జగన్నాథ టవర్స్‌లోని ఆయన అపార్ట్మెంట్లో సాక్షి టీవీలో పనిచేసే మహేష్ (43) ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నట్లు శుక్రవారం ఆయన కుటుంబ సభ్యులు తెలిపారు. పోలీసులు పోస్టమార్టం నిర్వహించి మహేష్ మృత దేహాన్ని కుటుంబ సభ్యులకు అప్పగించడం జరుగుతుందని తెలిపారు.

వరద బాధితులకు ఆర్ధిక సాయం

విశాలాంధ్ర-జగ్గయ్యపేట : విజయవాడ వరద బాధితులకు అండగా ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి సహాయ నిధికి జగ్గయ్యపేట ప్రైవేట్ స్కూల్స్ తరుపున రూ.8,61,880/- అందజేస్తున్నట్లు జగ్గయ్యపేట డివిజన్ ప్రైవేట్ (ఏ పి పి ఎస్ ఏ డెమొక్రటిక్) స్కూల్స్ అధ్యక్షులు షేక్ కాలేషా తెలిపారు.జగ్గయ్యపేట డివిజన్ లోని ఏ పి పి ఎస్ ఏ డెమొక్రటిక్ పరిధిలో గల స్కూల్స్ లోని విద్యార్థులు, ఉపాధ్యాయులు మరియు యాజమాన్యం కలిసి సేకరించినట్లు తెలిపారు. ఈ వరద సహాయ నిధిని జగ్గయ్యపేట శాసనసభ్యులు శ్రీ రామ్ రాజగోపాల్ కు డెమొక్రటిక్ చైర్మన్ గొల్లపూడి మోహన్ రావు చేతులు మీదుగా ముఖ్యమంత్రి సహాయ నిధికి అందజేసారు.ఈ కార్యక్రమం లో ప్రైవేట్ స్కూల్స్ అధినేతలు శ్రీ రామ్ బద్రి నారాయణ, కొమరగిరి భరద్వాజ్, వంకా యేసుబాబు, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

పార్కుల్లో స్వచ్ఛత హి సేవ

సింగల్ యూస్ ప్లాస్టిక్ బ్యాన్‌పై ర్యాలీ

విశాలాంధ్ర-విజయవాడ కార్పొరేషన్ : స్వచ్ఛత హి సేవ క్యాక్రమంలో భాగంగా నగరంలోని పార్కుల్లో సింగల్ యూస్ ప్లాస్టిక్‌ను నిషేధిస్తున్నట్లు నగరపాలక సంస్థ కమిషనర్ హెచ్.ఎం.ధ్యానచంద్ర తెలిపారు. స్థానిక రాజీవ్‌గాంధీ పార్క్, రివర్ ఫ్రంట్ ప్లాజాలో స్వచ్ఛత హీసేవ కార్యక్రమంలో భాగంగా కమిషనర్ శుక్రవారం శానిటేషన్ డ్రైవ్‌లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 2 వరకు జరుపు కుంటున్న స్వచ్ఛత హి సేవలో కార్యక్రమంలో భాగంగా ప్రజలు ఆహ్లాదంగా గడిపే ప్రదేశాల్లో శానిటేషన్ డ్రైవ్ నిర్వహించారన్నారు. రాజీవ్‌గాంధీ పార్క్, రివర్ ఫ్రంట్ ప్లాజా, స్వాప్ పార్కుల్లో నగర పౌరుల సహకారంతో పార్కులను పరిశుభ్రపరుస్తూ, ప్రజలకు మరింత ఆహ్లాదకరమైన వాతావరణాన్ని కల్పించటం ఈ కార్యక్రమ ఉద్దేశ్యమని తెలిపారు. అంతేకాకుండా సింగిల్ యూస్ ప్లాస్టిక్ బ్యాన్ అంశంపై ప్రజలకు అవగాహన కల్పించేలా పాఠశాల, కళాశాల విద్యార్థులు, నగర పౌరులు ర్యాలీలో పాల్గొని ప్రజలకు సింగిల్ యూస్ ప్లాస్టిక్ వల్ల కలిగే నష్టాలను వివరించి, వాళ్లకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ వెంకటేశ్వరావు, అడిషనల్ కమిషనర్ కేవీ.సత్యవతి, సీఎంఓహెచ్ డా.పి.రత్నావళి, శానిటరీ సూపర్‌వైజర్లు, ఇనస్పెక్టర్లు, సెక్రటరీలు, విద్యార్థులు పాల్గొన్నారు.

గ్రామాలలో మంచి ప్రభుత్వం కార్యక్రమం

విశాలాంధ్ర-కూచిపూడి: ఎన్ డి ఏ.కూటమిప్రభుత్వం అధికారంలోకివచ్చివంద రోజులు పూర్తి చేసుకున్న సందర్భంగా ప్రభుత్వం ఆదేశాల మేరకు గ్రామాలలో వారం రోజులు నిర్వహించుకునేశతదినోత్సవ వేడుకల ప్రచార కార్యక్రమాలు శుక్రవారం నుంచి ప్రారంభమైనాయి. దీనిలో భాగంగానే కోసూరు గ్రామ పంచాయితీ కార్యాలయం వద్ద తొలి రోజు కేకు కట్ చేసి కూటమి ప్రభుత్వానికి అభినందనలు తెలియచేశారు. 'ఈ సందర్భంగా ఇంటి ఇంటికీ ఇది మంచి ప్రభుత్వం' కరపత్రాలను పంపిణీ చేసి, ఎన్ డి ఏ ప్రభుత్వం 100 రోజులలో సాధించిన విజయాలను,అమలు చేస్తున్నపథకాలను కోసూరు గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు దేవినేని రమేష్ వివరించారు. కార్యక్రమంలో గ్రామ పంచా యితీ సర్పంచ్ పెనుమూడి రమేష్, ఉప సర్పంచ్ దళపతిరావు రామ కృష్ణరాజు, పంచాయతీ మరియు సచివాలయ సిబ్బంది, అధికార పార్టీ నాయకులు, కార్యకర్తలు గ్రామస్తులు పాల్గొన్నారు. వేములమడ పంచాయతీ సర్పంచ్ వేములమడ సీతారామయ్య పర్యవేక్షణలో నిర్వహించారు.

పర్యావరణ పరిరక్షణకు మొక్కలు నాటాలి

విశాలాంధ్ర-మచిలీపట్నంటౌన్: గ్లోబలైజేషన్ వల్ల పర్యావరణానికి ప్రమాదం ఏర్పడిందని,దీని నివారణ కొరకు ప్రతి వ్యక్తి ఒక మొక్క నాటాలని కృష్ణా విశ్వ విద్యాలయ రిజిస్ట్రార్ ఆచార్య కే శోభన్ బాబు అన్నారు. శుక్రవారం క్రిష్ణ యూనివర్సిటీ ఎన్ఎస్ఎస్ శాఖ ఆధ్వర్యంలో విద్యార్థులచే మొక్కలు నాటించిన అనంతరం ఆయన మాట్లాడుతూ, అడవుల నరికివేత, ముఖ్యంగా సముద్ర తీర ప్రాంతంలోని చిత్తడి అడవులైన మడ అడవులను నరికి వేయడం వల్ల సముద్రం పై నుండి వచ్చే మేఘాలు చల్లబడే పరిస్థితి పోయిందని, మరల వాటిని చల్లబరిచేందుకు ప్రతి వ్యక్తి ఒక మొక్క నాటి పర్యావరణాన్ని పరిరక్షించాలని సూచించారు.

బ్యాంకింగ్ సేవలకు ప్రత్యేక ఫెసిలిటేషన్ కేంద్రం

జిల్లా కలెక్టర్ డాక్టర్ జీ.సృజన

విశాలాంధ్ర-విజయవాడ (కృష్ణలంక) : భారీ వర్షాలు, వరదలతో నష్ట పోయిన ప్రజలకు బ్యాంకింగ్ సేవలు అందించేందుకు ప్రత్యేకంగా విజయ వాడ సబ్ కలెక్టర్ కార్యాల యంలో బ్యాంకింగ్ ఫెసిలిటేషన్ కేంద్రం ఏర్పాటు చేసినట్లు జిల్లా కలెక్టర్ డాక్టర్ జీ.సృజన తెలిపారు. బాధి తులు ఈ బ్యాంకింగ్ సేవలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. స్థానిక సబ్ కలెక్టర్ కార్యాలయంలో ప్రారంభమైన బ్యాంకింగ్ సేవల ఫెసిలిటేషన్ కేంద్రాన్ని రాష్ట్ర ఆర్థిక శాఖ అదనపు కార్యదర్శి జే.నివాస్, జిల్లా కలెక్టర్ శుక్రవారం

సందర్శించారు. ఆమె మాట్లాడుతూ భీమా సేవలకు ఏర్పాటు చేసిన ఫెసిలి టేషన్ కేంద్రం విజయవంతం కావటంతో బ్యాంకింగ్ సేవలకు ప్రత్యేక ఫెసిలిటేషన్ కేంద్రం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఎలాంటి ఇబ్బంది లేకుండా బ్యాంకింగ్ సేవలు పొందేందుకు, అక్కడికక్కడే దరఖాస్తుల పరిష్కారానికి ఈ కేంద్రం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఇందులో మొత్తం 13 బ్యాంకులు యూబీఐ, ఎస్‌బీఐ, బ్యాంక్ ఆఫ్ బరోడా, కెనరా బ్యాంక్, బ్యాంక్ ఆఫ్ ఇండియా, బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర, సప్తగిరి గ్రామీణ బ్యాంక్, పంజాబ్ నేషనల్ బ్యాంక్, సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఇండియన్ బ్యాంక్, యాక్సిస్ బ్యాంక్, హెచ్‌డీఎఫ్‌సీ, ఐసీఐసీ బ్యాంక్‌ల ప్రతినిధులు అందుబాటులో ఉన్నట్లు తెలిపారు. బ్యాంకింగ్ కమిటీ ఏజీఎం శ్రీనివాస్, యుబిఐ డీఆర్ హెడ్ మూర్తి, ఎల్‌డీఎం ప్రియాంక పాల్గొన్నారు.

విజయవాడ దక్షిణ ఏసీపీగా బంగారు రాజు బాధ్యతలు స్వీకరణ

విశాలాంధ్ర-విజయవాడ (క్రైం): విజయవాడ దక్షిణ ప్రాంత ఏసిపిగా ఉడతా బంగారు రాజు శుక్రవారం బాధ్యతలు తీసుకున్నారు. ఇప్పటి వరకు అవినీతి నిరోధక శాఖలో డిఎస్పిగా పనిచేసిన బంగారు రాజును ప్రభుత్వం ఇటీవల సాధారణ బదిలీలలో భాగంగా విజయవాడ కమీషనరేట్ కు బదిలీ చేసింది. వివాదారహితంగా, స్నేహపూర్వకంగా, నిష్పక్షపాతంగా, పనిచేసే రాజుకు ప్రతీ చోటా బాధితులకు న్యాయం చేస్తారని, ప్రతి ఫిర్యాదుకు రసీదు ఇస్తారన్న పేరుంది. నగరంలో అత్యంత కీలకంగా, విఐపిల నివాస ప్రాంతంగా ప్రసిద్ది చెందిన ఈ

ఏరియాల కృష్ణ లంక, సూర్యారావుపేట, గవర్నర్ పేట పోలీస్ స్టేషన్ల పరిధిలో ఉంది. సర్వీసు తొలి రోజుల్లో పెనమలూరు, సింగ్ నగర్, సూర్యారావు పేట, కృష్ణా లంక, కొత్తపేట, ఇబ్రహింపట్నంలలో ఎస్ఐగా , నగరంలో ట్రాఫిక్ ఎస్ ఐ గా బాధ్యతలు నిర్వహించారు. స్పెషల్ బ్రాంచ్, టాస్క్ ఫోర్స్, ఇమ్మిగ్రేషన్, పోలీసు శిక్షణ కళాశాల లలో పనిచేసి పదోన్నతిపై ఏలూరు సిఐగా వెళ్లారు. మైలవరం, విజయవాడ రైల్వే స్టేషన్ లలో సిఐగా పనిచేస్తూ మరో సారి పదోన్నతిపై ఏసిబిలో డిఎస్పిగా విధులు నిర్వహించారు. స్పెషల్ బ్రాంచ్ ఎస్ ఐగా తొలి సైబర్ నేరస్తుడుగా ప్రసిద్ది నొందిన కోలా కృష్ణ మోహన్ కేసును ఒక కొలిక్కి తెచ్చారు. ఏలూరు సిఐగా వున్నప్పుడు జరిగిన 3 హత్య కేసులలో నిందితులకు జీవిత ఖైదు పడేలా చేసారు. రైల్వే సిఐగా రూ.70 లక్షల విలువైన బంగా రం రికవరీ చేసి డిజిపి నుండి రివా ర్డులు అందుకున్నారు. రౌడీ కార్యకలా పాలు మానుకోలేని వారిని కౌన్సిలింగ్ ద్వారా మార్చడం తన ముఖ్య విధిగా భావిస్తున్నానని, సిబ్బంది సహకరించాలని కోరారు.

మహిళల్లో ప్రమాదకరంగా పెరుగుతున్న

ఎండోమెట్రియల్ క్యాన్సర్

- ప్రముఖ సర్జికల్ అంకాలజిస్ట్, రోబోటిక్ సర్జన్ డాక్టర్ ధర్మేంద్ర కుమార్ వి

విశాలాంధ్ర - విజయవాడ ఎడ్యుకేషన్ : ఆత్యంత సాధారణ స్త్రీ జననేంద్రియ

క్యాన్సర్లలో ఒకటైన ఎండోమెట్రియల్ క్యాన్సర్ (గర్భాశయ క్యాన్సర్ అని కూడా చెబుతుంటారు) ఆంధ్రప్రదేశ్లో గణనీయంగా పెరుగుతోందని ప్రపంచ గైనకాలజిక్ అంకాలజీ దినోత్సవం సందర్భంగా మణిపాల్ సూపర్ స్పెషాలిటీ హస్పిటల్, విజయవాడలోని ప్రముఖ సర్జికల్ అంకాలజిస్ట్, రోబోటిక్ సర్జన్ డాక్టర్ ధర్మేంద్ర కుమార్ వి తెలిపారు. ఒకప్పుడు పెద్ద వయసు మహిళలను ఎక్కువగా ప్రభావితం చేసే ఈ వ్యాధి ఇప్పుడు యువతులలో కూడా ఎక్కువగా నిర్ధారణ అవుతోందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఆసుపత్రులు, ముఖ్యంగా విజయవాడ, తిరుపతి మరియు రాజమండ్రి వంటి నగరాల్లో, స్త్రీ జననేంద్రియ క్యాన్సర్ కేసులు పెరుగుతున్నాయని నివేదించబడ్డాయన్నారు. వీటిలోనూ ఎండోమెట్రియల్ క్యాన్సర్ పెరుగుతున్న ఆందోళనగా మారిందన్నారు.ఎండోమెట్రియల్ క్యాన్సర్ను సమర్థవంతంగా చికిత్స చేయడంలో, ముఖ్యంగా డా విన్సీ రోబోటిక్ సిస్టమ్ వంటి అధునాతన వైద్య సాంకేతికతల లభ్యతతో, తొలిదశ లోనే రోగ నిర్ధారణ యొక్క ప్రాముఖ్యతను డాక్టర్ ధర్మేంద్ర తెలిపారు. రోగనిర్ధారణ అలస్యమైన ఎడల అది తీవ్రమైన పరిణామాలకు దారి తీస్తుందనీ హెచ్చరించారు. ముందస్తు వ్యాధి నిర్ధారణ పరీక్షలు రోబోటిక్ - సహాయక శస్త్ర శస్త్రచికిత్స వంటి అధునాతన చికిత్సా పద్ధతులను మెరుగ్గా స్వీకరించటం యొక్క తక్షణ అవసరమని ఆరోగ్య సంరక్షణ నిపుణులు, మణిపాల్ సూపర్ స్పెషాలి టీ హాస్పిటల్, విజయవాడ నుండి సర్జికల్ అంకాలజిస్ట్ ధర్మేంద్ర తెలిపారు.

ఉచిత మెగా మెడికల్ క్యాంపు

విశాలాంధ్ర - గుడివాడ : ఇటీవల బుడమేరు వల్ల మునిగిపోయిన పలు ప్రాంతాల ప్రజకు అంటు వ్యాదులు ప్రబలకుండ ఉండేందుకు ఇండియన్ మెడికల్ అసోసియేషన్ అధ్వర్యంలో ఈ నెల 22వ తేదిన ఒకే రోజున నందివాడ మండలంలోని పుట్టగుంట, రామపురం, రుద్రపాకలలో ఉచితంగా మెగా మెడికల్ క్యాంపును నిర్వహిస్తున్నట్లు అసోసియేషన్ అధ్యక్షా, కార్యదర్శులు పాలడుగు వెంకట్రావ్, పిన్నమనేని శివరామకృష్ణప్రసాద్‌లు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆదివారం నిర్వహించే మెడికల్ క్యాంపులో అసోసియేషన్ వైద్యులు చర్మవ్యాధులు, షుగర్, ముక్కు, చెవి,గొంతు, కండరాలు, ఎముకలు, పళ్లు తదితర వ్యాధులకు పరీక్షలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ ఆవకాశాన్ని నందివాడ గ్రామలలోని పుట్టగుంట, రామపురం, రుద్రపాక గ్రామస్తులు సద్వినియోగం చేసుకోవలని ప్రకటనలో కోరారు.

టీడీపీ సీనియర్ నేత మృతి

విశాలాంధ్ర-విస్సన్నపేట టౌన్: విస్సన్నపేట మండల తెలుగుదేశం పార్టీ సీని యర్ నాయకుడు భూక్యా శ్రీరాములు (69) శుక్ర వారం ఉదయం అనారో గ్యంతో మృతి చెందారు. మండలంలోని

చంద్రుపట్ల గ్రామానికి చెందిన ఆయన పార్టీ ఆవిర్భావం నుంచి పార్టీలో కొనసాగుతూ, గ్రామానికి సర్పంచిగా, ఎంపీటీసీ సభ్యునిగా గతంలో పనిచేశారు. ప్రస్తుతం మండల స్థాయి నాయకునిగా ఉన్న శ్రీరాములుకు భార్య, ఇద్దరు కుమార్తెలు, ఒక కుమారుడు ఉన్నారు. మరణ సమా చారం తెలుసుకున్న పలువురు టీడీపీ నాయకులు, కార్యకర్తలు నివాళులర్పించారు.

వెస్ట్ ఏసీపీగా బాధ్యతలు స్వీకరించిన దుర్గారావు

విశాలాంధ్ర-విజయవాడ (క్రైం): విజయవాడ వెస్ట్ జోన్ ఏసీపీగా ఎన్ఎస్ వీకే దుర్గారావు శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు.అనంతరం జిల్లా ఎస్పీ రాజశేఖర్ బాబును మర్యాదపూర్వకంగా కలిసి పుష్ప గుచ్ఛం అందజేశారు. ఇంటలిజెన్స్ డీఎస్పీగా ఉన్న దుర్గారావును వెస్ట్ జోన్ ఏసీపీగా నియమిస్తూ డీజీపీ ద్వారకా తిరుమలరావు ఆదివారం ఉత్తర్వులు జారీ చేశారు. దుర్గారావు గతంలో విజయవాడ టూ టౌన్ సీఐగా, ట్రాఫిక్-3 స్టేషన్ సీఐగా బాధ్యతలు నిర్వర్తించారు. ముఖ్యంగా విజయవాడ వెస్ట్ జోన్ పరిధిలోని టూ టౌన్ స్టేషన్ సీఐగా పని చేసినప్పుడు మంచి పేరు పొందారు. నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉండటంతోపాటు నేరాల నియంత్రణ కోసం తనదైన శైలిలో పని చేసి అందరి మన్ననలు పొందారు. బాధ్యతలు స్వీకరించిన ఏసీపీ దుర్గారావుకు పలువురు సీఐలు, ఎస్ఐలు, పోలీసు సిబ్బంది అభినందనలు తెలిపారు.

ఏడేళ్ల బాలుడికి ఏవోఐలో విజయవంతంగా చికిత్స

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): హై-రిస్క్ మెదుల్లోబ్లాస్టోమాతో బాధపడుతున్న ఏడేళ్ల బాలుడికి మంగళగిరిలోని అమెరికన్ అంకాలజీ ఇనిస్టిట్యూట్ (ఏవోఐ)లో

విజయవంతంగా చికిత్స చేశారు. ఇంటెన్సివ్ ట్రీట్మెంట్ ప్లాన్‌లో భాగంగా, క్రానియోస్పైనల్ రేడియేషన్ నిర్వహించారు. క్యాన్సర్ కణాలను తొలగించడానికి, వ్యాధి వ్యాప్తి చెందకుండా నిరోధించడానికి మెదడు, వెన్నెముక రెండింటినీ లక్ష్యంగా చేసుకుని అందించే రేడియేషన్ థెరపీ యొక్క ప్రత్యేక రూపం ఇది. చికిత్స పూర్తయిన తర్వాత, బాలుడు గత ఐదేళ్లుగా రెగ్యులర్ ఫాలోఅప్‌లతో డాక్టర్ల పర్యవేక్షణలో ఉన్నాడు. ప్రస్తుతం అతను క్యాన్సర్ ను జయించాడు. ఈ విజయం పట్ల సిటిఎస్ఐ దక్షిణాసియా సీఈఓ. హరీష్ త్రివేది, ఏవోఐ సీవోవో ఆర్. మహేంద్ర రెడ్డి తమ సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఏవోఐ మంగళగిరి రేడియేషన్ అంకాలజిస్ట్ డాక్టర్ ఎస్. మణికుమార్ ఈ సందర్భంగా మాట్లాడుతూ, సెప్టెంబర్ నెలను బాల్య క్యాన్సర్ అవగాహన మాసంగా నిర్వహిస్తున్నందున, తొలి దశలో రోగ నిర్ధారణ, అధునాతన చికిత్స, పీడియాట్రిక్ అంకాలజీలో నిరంతర పర్యవేక్షణ, తదుపరి సంరక్షణల ప్రాముఖ్యతకు ఈ కేసు శక్తివంతమైన రిమైండర్ గా నిలుస్తుందని అన్నారు.

వరదబాధితుల కోసం రూ.50 లక్షల విరాళం

విశాలాంధ్ర-వీరులపాడు: వరదబాధితుల సహాయార్థం ముఖ్యమంత్రి సహాయ నిధికి 50 లక్షల విరాళాన్ని వీరుల పాడు గ్రామస్తుడు అల్లూరు శ్రీనివాసరావు ఐటి మినిస్టర్ నారా లోకేష్‌కి చెక్‌ని అంది ంచి తన ఔదార్యాన్ని చాటుకు న్నాడు. వీరులపాడు వాసి అయినందుకు గర్వంగా వుందని సీపీఐ పార్టీ సీనియర్ నాయకులు పట్టిగొండ చంద్రమోహన్ కొనియాడారు.

ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా సేవలు

జిల్లా కలెక్టర్ డాక్టర్ జీ.సృజన

విశాలాంధ్ర-విజయవాడ (కృష్ణలంక) : ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా సేవలు అందిస్తూ సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేస్తున్న ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకుని ఆర్థికంగా బలోపేతం కావాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ జీ.సృజన తెలిపారు. రాష్ట్రంలో టీడీపీ ప్రభుత్వం ఏర్పడి 100 రోజులు పూర్తి అయిన సందర్భంగా కలెక్టర్ శుక్రవారం రామలింగేశ్వరనగర్‌లో ఇంటింటిని సందర్శించి ప్రభుత్వ పథకాలను వివరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం అవ్వాతాతలకు రూ.4వేలు, దివ్యాంగులకు రూ.6వేలు పెన్షన్ పెంచినట్లు తెలిపారు. నిరుపేదల ఆకలి తీర్చేం దుకు అన్నా క్యాంటీన్లు ద్వారా రూ.5లకే భోజనం పెడుతున్నట్లు తెలిపారు. రైతులకు చెల్లించాల్సిన ధాన్యం బకాయిలను చెల్లించటం జరిగిందని, ల్యాండ్ టైటలింగ్ యాక్ట్‌ను రద్దు చేయటంతో పాటు మెగా డీఎస్సీ ద్వారా ఉద్యోగావకాశాలు కల్పించాలన్న నిర్ణయం తీసుకోవటం జరిగింద న్నారు. రానున్న రోజుల్లో సంక్షేమం, అభివృద్ధి ధ్యేయంగా ప్రభుత్వం వినూత్న పథకాలను అమలు చేయనుందని వాటిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

మైనర్ పై అత్యాచారం కేసులో ఇద్దరు నిందితులకు 20 ఏళ్ల జైలు

విశాలాంధ్ర-గుంటూరు (లీగల్) : మైనర్ బాలిక అత్యాచారానికి గురైన కేసులో నేరం రుజువు కావడంతో ఇద్దరు నిందితులకు చెరో 20 ఏళ్ల జైలు శిక్ష, 50 వేల రూపాయల జరిమానా విధిస్తూ గుంటూరు పోక్సో కోర్టు ఇన్చార్జి న్యాయమూర్తి కె.నీలిమ శుక్రవారం తీర్పు చెప్పారు. ప్రాసిక్యూషన్ కథనం ప్రకారం స్థానిక ఏటుకూరు రోడ్డు, చాకలిగుంటకు చెందిన మైనర్ బాలికను అదే ప్రాంతానికి చెందిన బాణావత్ గోపి నాయక్ పెళ్లి చేసుకుంటానని నమ్మించి పలుమార్లు అత్యాచారం చేశాడు. ఈ విషయం తెలిసిన ఇంటి పెద్దలు ఆమెను కట్టడి చేశారు. 2018 జూన్ 21న గోపి నాయక్ ను పెళ్లి చేసుకోవటం కోసం బాలిక ఇంటి నుండి పరారైంది. ఎన్నిసార్లు ఫోన్ చేసినప్పటికీ గోపీనాయక్ స్పందించలేదు. ఈమె పరిస్థితిని గమనించిన షేక్ మహమ్మద్ రఫీ అనే ఆటో డ్రైవర్ కిడ్నాప్ చేసి నెహ్రూ నగర్ లోని ఓ ఇంటిలో ఆమెపై అత్యాచారం చేశాడు. మరుసటి రోజు బలవంతంగా తలుపులు తెరుచుకొని ఇంట్లో వారికి ఫోన్ చేయడంతో వారు వచ్చి ఇంటికి తీసుకెళ్లారు. నిందితులు ఇద్దరిపై నేరం రుజువు కావడంతో జైలు శిక్ష, జరిమానా విధిస్తూ, జరిమాను మొత్తాన్ని బాలికకు అందించాలిందిగా న్యాయమూర్తి నీలిమ ఉత్తర్వులు జారీ చేశారు. పబ్లిక్ ప్రాసిక్యూటర్ కె శ్యామల ప్రాసిక్యూషన్ నిర్వహించగా, అప్పటి ఈస్ట్ డిఎస్పి కె.శ్రీనివాసులు కేసు దర్యాప్తు చేశారు.

ఘనంగా ఏఎన్ఆర్ శతజయంతి వేడుకలు

విశాలాంధ్ర- విజయవాడ (వన్‌టౌన్): డాక్టర్ బ్రహ్మదేశం సోషల్ సర్వీస్ సొసైటీ ఆధ్వర్యంలో దాదా సాహెబ్ ఫాల్కే అవార్డు గ్రహీత,పద్మవిభూషణ్ డాక్టర్ అక్కినేని నాగేశ్వర రావు జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. శుక్రవారం తుమ్మలపల్లి కళాక్షేత్రం ప్రాంగణంలో జరిగిన కార్యక్రమానికి టీడీపీ కార్పొరేటర్ ఉమ్మడి వెంకటేశ్వరరావు (చంటి) అక్కినేని చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భముగా ఆయన మాట్లాడుతూ భారత చలన చిత్ర రంగంలో మరపురాని మహా నటుడని.గొప్ప గుప్త వితరణశీలి అని అన్నారు.ఆయన నటించిన చిత్రాలు అజరామమని తెలిపారు. సొసైటీ అధ్యక్షులు,వాకర్స్ డిప్యూటీ గవర్నర్ డాక్టర్ బ్రహ్మదేశం వసంత్ కుమార్ మాట్లాడుతూ మహా నటుడు అక్కినేని శిలా విగ్రహాన్ని తుమ్మలపల్లి కళా క్షేత్రం ప్రాంగణం లోనెలకొల్పే విషయం లో కార్పొరేటర్ ఉమ్మడి వెంకటేశ్వర రావు కృషికి ధన్యవాదములు తెలిపారు. అక్కినేని విగ్రహ ప్రతిష్టాపనకు పనులు చురుకుగా కొనసాగుతున్నాయని, అతిత్వరలో పనులు పూర్తిన తరువాత ప్రారంభోత్సవ వేడుకలు నిర్వహిస్తామని తెలిపారు. అనంతరం మాతృదేవోభవ ఆశ్రమంలో వృద్ధులకు అన్నదానం చేశారు.సొసైటీ కార్యదర్శి కొండకొండాయ గుంట రాము.గుర్రం ఏడు కొండలు , విశ్వేసరయ్య తదితరులు పాల్గొన్నారు.

హరికథకులు కోట మృతికి పలు కళా సంస్థలు సంతాపం

విశాలాంధ్ర విజయవాడ కల్చరల్ : సుప్రసిద్ధ హరికథా విద్వాంసులు పద్మశ్రీ అవార్డు గ్రహీత కోట సచ్చిదానంద శాస్త్రి భాగవతులు (92) మృతికి పలు కళా సంస్థలు తీవ్ర సంతాపాన్ని వెలిబుచ్చాయి. తెలుగునాట వర్ధిల్లిన హరికథా గాన కళా ప్రక్రి యకు మహోత్కృష్ట రూపాన్ని అందించిన హరికథా పితా మహుడు ఆదిభట్ల నారాయణదాస వర్యుల వారి సంప్రదాయాన్ని అలా కొనసాగిస్తూన్న వారిలో మొట్టమొదటిగా హరికథను పద్మశ్రీ స్థాయికి తీసుకెళ్లిన భాగవతవరేణ్యులు కోట సచ్చిదానందశాస్త్రి మృతి హరికథా రంగానికి తీరనిలోటని కళా రంగం యావత్తు తీవ్ర దిగ్భ్రాంతికి గురయిందని సంగీత సాహిత్య కళా సంస్థల ప్రతినిధులు పలువురు వారి సంతాపాన్ని తెలియజేశారు.

కార్మికులు అంకితభావంతో పనిచేయాలి

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : కార్మికులు తమకు కేటాయించిన విధుల్లో అంకితభావంతో పనిచేయాలని నగర కమిషనర్ పులి శ్రీనివా సులు కోరారు. స్వచ్ఛత హి సేవాలో భాగంగా స్థానిక రెవెన్యూ కళ్యాణ మండపంలో ఐటీసీ బంగారు భవిష్యత్ ఆధ్వర్యంలో నగరపాలక సంస్థ ప్రజారోగ్య కార్మికులకు వైద్య పరీక్షలు, ఆర్థిక పొదుపుపై అవగాహన శిబిరం శుక్రవారం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన కమిషనర్ మాట్లాడుతూ కార్మికులకు, వారి కుటుంబ సభ్యులకు జీఎంసీ తరుపున నియోజకవర్గాల వారీగా మెగా హెల్త్ క్యాంప్ ఏర్పాటు చేస్తామని తెలిపారు. నగర ప్రజల ఆరోగ్య రక్షణకు తెల్లవారుజాము నుంచే విధుల్లో ఉండే ప్రజారోగ్య కార్మికులకు వైద్య పరీక్షలు, వారికి ఆర్థిక అంశాలపై ఐటీసీ బంగారు భవిష్యత్ ప్రతినిధులు అవగాహన కల్పించడం అభినందనీయమన్నారు. నగర కమిషనర్ సూచనల మేరకు ప్రజారోగ్య కార్మికులకు త్వరలో క్యాన్సర్ స్క్రీనింగ్ క్యాంప్ ఏర్పాటు చేస్తామ న్నారు. ఐటీసీ బంగారు భవిష్యత్ సీనియర్ ప్రోగ్రాం మేనేజర్ గౌరీ నాయుడు మాట్లాడుతూ కార్మికుల పిల్లల్లో 18 నుంచి 30 ఏళ్లలోపు, 8వ తరగతి పాసై నిరుద్యోగులుగా ఉంటే వారికి తగిన వృత్తి శిక్షణ అందించి, ప్రైవేట్ కంపెనీల్లో ఉద్యోగాలు అందించేందుకు తోడ్పాటు ఇస్తామని తెలిపారు. అనంతరం కార్మికుల ఆరోగ్య భద్రత, ఆర్థిక అంశాలపై అవగాహన పుస్తకాలు, పర్యావరణ హితంగా ఉండే గుడ్డ సంచులను అందించారు. కార్యక్రమంలో పోస్టల్ డిపార్ట్‌మెంట్ పీఆర్వో మాధవ్, శానిటరీ సూపర్‌వైజర్ సోమశేఖర్, ఐటీసీ బంగారు భవిష్యత్ నుంచి సురేష్, సిబ్బంది పాల్గొన్నారు.

22 నుంచి మహాకవి జాషువా జయంతి వారోత్సవాలు

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : ఈ నెల 22 నుంచి జరిగే మహాకవి జాషువా జయంతి వారోత్స వాలను విజయవంతం చేయాలని మాజీ మంత్రి, మహాకవి జాషువా కళా పీఠం చైర్మన్ డొక్కా మాణిక్య వరప్రసాద్ కోరారు. శుక్రవారం అరండల్ పేటలోని తన కార్యాలయంలో మహాకవి జాషువ 129వ జయంతి వారోత్సవాలు ఆహ్వాన పత్రికలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డొక్కా మాణిక్య వరప్రసాద్ మాట్లాడుతూ జాషువా పద్యానికి పట్టాభిషేకం పేరుతో జరుగుతున్న జయంతి వారోత్సవాల్లో భాగంగా 22వ తేదీ సాయంత్రం 6 గంటలకు వెంకటేశ్వర స్వామి ఆలయం ఆవరణలోని అన్నమయ్య కళావేదికలో జాషువా పద్యానికి పట్టాభిషేకం అంశంపై ముఖ్యఅతిథిగా అనంతపురం కేంద్రీయ విశ్వ విద్యాలయం తెలుగు శాఖాధ్యక్షులు, అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ గరికపాటి గురజాడ ప్రసంగించనున్నట్లు తెలిపారు. 23వ తేదీ మార్కెట్ సెంటర్‌లోని హిందూ కాలేజ్ న్యూ సెమినార్ హాల్లో జాషువా సాహిత్యం సామాజిక సంస్కరణ అంశంపై హిందూ కాలేజీ ప్రిన్సిపాల్ పీఎం ప్రసాద్, 24వ తేదీ ఉదయం 10 గంటలకు ఏసీ కళాశాలలోని జేడీ శీలం కాన్ఫరెన్స్ హాల్లో క్రీస్తు చరిత్ర కండకావ్యంపై ఏసీ కళాశాల రిటైర్డ్ ప్రిన్సిపల్ డాక్టర్ టి.మాథ్యూ భాస్కర్, గుర్రం జాషువా స్మారక సమితి చైర్మన్ డాక్టర్ పెద్దింటి యోహాసులు ముఖ్య వక్తలుగా ప్రసంగిస్తారని తెలిపారు. 25న సాయంత్రం మూడు గంటలకు బ్రాడీపేటలోని శారదా నికేతన్‌లో జాషువా సాహిత్యంలో స్త్రీ అంశంపై జేకేసీ కళాశాల రిటైర్డ్ లెక్చరర్ డాక్టర్ మత్త విజయశ్రీ, శారదా నికేతన్ ప్రిన్సిపల్ డాక్టర్ పి.కోటి రత్నం ప్రసంగిస్తారన్నారు. 26న ఉదయం 10 గంటలకు కన్నావారితోట జాషువా విగ్రహం వద్ద జాషువా సాహిత్యం జీవితం అనే అంశంపై తెనాలి ఏపీపీ పరుసపోగు సునీల్ కుమార్, 27న ఉదయం 10 గంటలకు సీపీఎం ఆధ్వర్యంలో సాయంత్రం 6 గంటలకు బృందావన్ గార్డెన్స్‌లోని శ్రీ వెంకటేశ్వర స్వామి ఆల యం ఆవరణలో అన్నమయ్య కళావేదికలో విశ్వనరుడు జాషువా-పద్య నాటకం అంశంపై సభ, 28న ఉదయం 10 గంటలకు ప్రభుత్వ కార్యక్రమం ఉంటుందని వివరించారు. ఈ సమావేశంలో మాదిగ జన సేవా సమితి సభ్యులు పాల్గొన్నారు.

వేదాద్రిలో 'ఇది మంచి ప్రభుత్వం'

విశాలాంధ్ర - జగ్గయ్యపేట : కూటమి ప్రభుత్వం దిగ్విజయంగా వంద రోజులు పాలన పూర్తి చేసుకున్న సందర్భంగా జగ్గయ్యపేట మండలం, వేదాద్రి గ్రామంలో నిర్వహించిన ఇది మంచి ప్రభుత్వం అనే కార్యక్రమంలో నాయకులు మరియు అధికారులతో కలిసి ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) పాల్గొన్నారు.ఈ సందర్భంగా తాతయ్య మాట్లాడుతూ అందరి మంచి కోరుతూ రాష్ట్ర ప్రగతికి పాటుపడుతూ ప్రజలతో ఇది మంచి ప్రభుత్వం అనిపించుకుంది కూటమి సర్కారని దిగ్విజయంగా వంద రోజులు పాలన పూర్తి చేసుకుందన్నారు. 2024 జూన్ 12న నారా చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసి సెప్టెంబర్ 20వ తేదీకి 100రోజులైందని, రాష్ట్ర ఖజానాను జగన్ మోహన్ రెడ్డి దివాళా తీయించినా 100 రోజుల్లోనే 100కు పైగా అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను చేశారన్నారు. మొదటి వందరోజుల్లో జగన్ ప్రభుత్వం రూ.250 పెన్షన్ పెంచడం తప్ప మరే ఇతర హామీని అమలు చేయలేదు అన్నారు. మళ్లీ జగనే వచ్చి ఉంటే కరెంట్ ఛార్జీల బాదుడు, కరెంటు కోతలు పెరిగి ఉండేవి అన్నారు.ప్రజల ధన, మాన, ప్రాణాలకు, ఆస్తులకు రక్షణ ఉండేది కాదు అన్నారు. పింఛన్ రూ.3 వేలకే పరిమితమై ఉండేదన్నారు. నేడు చంద్రన్న చల్లని పాలనలో ప్రజలు స్వేచ్ఛగా జీవించగలుగు తున్నారన్నారు. ఇచ్చిన హామీ మేరకు పెన్షన్లు ఒకేసారి రూ.1,000 పెంచి 1వ తేదీనే ఇళ్ల వద్ద రూ.4వేలు ఇవ్వడం జరిగిందన్నారు. బకాయిలు రూ. 3వేలు కూడా కలిపి రూ.7వేలు పెన్షన్ ను 64లక్షల మందికి పైగా ఇవ్వడం దేశ చరిత్రలో తొలిసారన్నారు. నిరుద్యోగ యువతకు 16,437 ఉపాధ్యాయ నియామకాలకు మెగా డీఎస్సీకి చర్యలు తీసుకు న్నారని, తొమ్మిది డీఎస్సీల ద్వారా 1996 నుండి నేటి వరకుచంద్రబాబు ప్రభుత్వాలు 2,32,179 మంది ఉపాధ్యాయ నియామకాలు చేశాయి అన్నారు. జగన్ ఐదేళ్ల పాలనలో ఒక్క డీఎస్సీ కూడా నిర్వహించకుండా యువతకు ద్రోహం చేశారని ఆరోపించారు.పేదవారి ఆకలి తీర్చేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు రాష్ట్ర వ్యాప్తంగా ఇప్పటికే 100పైగా అన్న క్యాంటీన్లు ఏర్పాటు చేసి పేదల పెన్నిధి అయ్యారని పొగిడారు.విజయవాడ వరద బాధితులకు ప్రస్తుత ప్రభుత్వం ప్రతి ఇంటికి 25 కేజీల బియ్యం, 2 కేజీల బంగాళదుంపలు 2 కేజీల కందిపప్పు, 1 కేజీ చక్కెర,1 లీటర్ పామాయిల్, బిస్కెట్లు అందించి నదని,ఆదివాసి ప్రాంతాలలో జగన్ ప్రభుత్వం గోదావరి వరద బాధితులకు 5 కేజీల బియ్యం, 50 గ్రాముల కందిపప్పు, 4 టమో టాలు, 4 బంగాళాదుంపలు మాత్రమే ఇచ్చి చేతులు దులుపుకుంద న్నారని విమర్శించారు. కార్యక్రమంలో మాజీ మార్కెట్ యార్డు చైర్మన్ కట్టా వెంకట నరసింహారావు, గ్రామ సర్పంచ్ గుడారు పేరయ్య, బండి నరేష్,రవి, బుజ్జి, నాగయ్య మరియు అధికారులు తదితరులు పాల్గొన్నారు.